# టిడిపి కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన గండి బాబ్జి

విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా వేదికలో గురువారం రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని అన్నారు. అందులో భాగమే ప్రతిరోజు రాష్ట్ర ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నారని అన్నారు. సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు.

# 'యూనియన్ నారీ శక్తి' పథకంపై అవగాహన సదస్సు

విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్స్ ఉమెన్స్ వింగ్ యూనియన్ నారీ శక్తి స్కీమ్ పై అవగాహనా సదస్సును గురువారం నిర్వహించింది. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ నరసింహ కుమార్ మాట్లాడుతూ, నారీ శక్తి పథకం ముఖ్య లక్షణాలను వివరించారు. యూనియన్ నారీ శక్తి పథకం వ్యాపారంలో మహిళలకు సాధికారత కల్పించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు. ఇది కేవలం క్రెడిట్ సౌకర్యాలను అందించడమే కాకుండా నైపుణ్యాభివృద్ధి, మార్గదర్శకత్వం సలహా సేవలను కూడా అందించడానికి రూపొందించిందని తెలిపారు. యూనియన్ నారీ శక్తి పథకం మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతుగా వర్కింగ్ క్యాపిటల్ మరియు టర్మ్ లోన్లతో సహా వివిధ రుణ సౌకర్యాలను అందిస్తుంది. రుణ మొత్తం కనిష్టంగా రూ. 2 లక్షలతో మొదలవుతుంది తెలిపారు. గరిష్ట సీలింగ్ లేకుండా ఉంటుంది. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రుణ పరిమితి రూ. 20 లక్షలు. అదనంగా, సి.జి.ఎం.ఎస్.ఈ పథకం కింద ఎక్స్పోజర్ కవర్ అయితే ఎటువంటి కొలెట్రాల్ సెక్యూరిటీ అవసరం లేదని నారీ శక్తి శాఖ మేనేజర్ ముకుంద ప్రియ వివరించారు. రూ. 2 కోట్ల వరకు రుణాలకు ప్రాసెసింగ్ ఛార్జీలను కూడా మాఫీ చేస్తున్నామని రూ. 2 కోట్ల కంటే ఎక్కువ రుణాలకు 50% రాయితీని అందిస్తున్నామని తెలియజేశారు. డా.వై.గీతా శ్రీకాంత్, మహిళా విభాగం చైర్ పర్సన్, శ్రీమతి.ఎ. లీలా రాణి, వైస్ చైర్పర్సన్ , పలువురు మహిళా పారిశ్రామికవేత్తలు కూడా సమావేశంలో పాల్గొని, పథకం ద్వారా అందించిన అవకాశాలపై వారి అనుభవాలను పంచుకున్నారు.

## జనవరి 4న విశాఖలో నావికాదళ విన్యాసాలు

(మొదటి పేజీ నుంచి)

జరుగుతాయని వెల్లడించారు. నేవీ తరఫున అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని, క్రంటోల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, డీసీపీ అజిత, కమాండర్లు వై.కె. కిషోర్, మనోజ్ కుమార్, లెఫ్టినెంట్ కమాండర్లు సంజీబ్ శరణ్, ఉజైర్ కుస్రో, డీఆర్వో బీహెచ్. భవానీ శంకర్, ఇతర విభాగాల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ నుంచి)

అభ్యంతరాలు రాగా 3,855 వినతులను పరిష్కరించామని, ఇంకా 420 పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా సమావేశానికి భాజపా తరఫున హాజరైన ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పలు అంశాలను ఎన్నికల జాబితా పరిశీలకుల దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ఓటర్ల జాబితాలో తప్పిదాలు జరిగాయని, జనాభా నిష్పత్తికి, ఓటర్ల నిష్పత్తికి భారీ వ్యత్యాసాలు వచ్చాయని చెప్పారు. బోగస్ ఓట్లను స్వయంగా పరిశీలించి గుర్తించామని, అధికారులకు నివేదించామని గుర్తు చేశారు.

# గంజాయి అక్రమ రవాణా అరికట్టాలి

(మొదటి పేజీ నుంచి)

ఎస్సై సూర్యనారాయణ లు పూల మొక్కలను అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ జట్టీ సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న విధానాన్ని మరియు రికార్డుల ను క్షుణ్ణం గా పరిశీలించారు. 2022, 2023, 2024 మూడు సంవత్సరాలు గా పెండింగ్ లో ఉన్న కేసులను మరియు వాటి ప్రస్తుత దర్యాప్తు స్థాయి ని అడిగి తెలుసుకున్నారు. అదే విధముగా క్రైమ్ రికార్డులను, కేసు నమోదు మొదలు, కోర్టు డిస్పోజల్ వరకు గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ కేసుల దర్యాప్తు, గంజాయి కేసులో పురోగతి, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చీటింగ్ ఇతర కేసుల యొక్క సిడి ఫైల్స్, పెండింగ్ ట్రయల్ కేసుల ఫైళ్లు, స్టేషన్ లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాపర్టీ రిజిస్టర్, కోర్ట్ కు సంబంధించిన రికార్డ్స్ మరియు ఇతర రికార్డులను క్షుణ్ణంగా రేంజ్ డీ ఐ జి పరిశీలించారు. కేసులలో దర్యాప్తు జరుగుతున్న విధానం, పురోగతి గూర్చి ఆరా తీసి, సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధి విధానాలపై దిశానిర్దేశం చేసి, వీలైనంత తొందరగా చార్జి షీట్ ఫైల్ చేయాలనీ ఆదేశించారు.కేసు లలో కోర్టు లలో ట్రయిల్ త్వరితగతిన పూర్తి చేసి, ముద్దాయిలకు శిక్ష పడేటట్లు ఉండేందుకు సూచనలు చేశారు.గంజాయి అక్రమ రవాణాను అరికట్టి, తప్పించుకుని తిరుగుతున్న నిందితులను తక్షణమే అరెస్టులు చేయాలనీ రేంజ్ డీఐజి గంజాయి కేసుల్లో కింగ్ పిన్ లను అరెస్టు చేసే విధంగా నిర్దేశించారు. గంజాయి అక్రమ రవాణా చేసే, ఆక్రమంగా ఆస్తులు కూడబెట్టిన వారి జాబితా ని తయారు చేసి, సదరు ఆస్తులను, చట్ట ప్రకారం జప్తు చేసెలా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి కేసులో అరెస్ట్ అయిన ప్రతి ముద్దాయి పైన సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసి, వారి ప్రవర్తనను క్షుణ్ణంగా పరిశీలించి,మరలా నేరం చేసిన వ్యక్తుల పై కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని రేంజ్ డీ ఐ జి గోపీనాథ్ జట్టి ఉత్తర్వులు జారీ చేసారు. మత్తు పదార్థాలు వల్ల కలిగే దుష్ప్రభావాలు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వాట్స్ అప్ గ్రూప్ ద్వార కూడా వారికీ సమాచారం చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండేలా రోడ్డు భద్రతా నియమాల పై అవగాహన కల్పించి వాహన తనిఖీలు నిర్వహించాలని, నాటు సారా తయారీ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్ఫోర్స్మెంట్ వర్క్ (డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్) ఎక్కువగా నమోదు చేయాలని ఆయన సూచించారు.

**ప్రతి మహిళకు భద్రతకుభరోసా:-**

మహిళల భద్రతకు పెద్దపీటవేస్తూ, వారి రక్షణకై మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మహిళకు భద్రత కల్పించేందుకు అండగా పోలీస్ శాఖ ఉందని భరోసా ని వారికి కల్పించాలని తెలిపారు. గ్రామాలను సందర్శించి గ్రామస్థాయిలో ప్రజలకు సైబర్ నేరాలు, వాటి నుండి జాగ్రత్త గా ఉండుటకు, ప్రజలు వారి తాలూకా బ్యాంక్ అక్కౌంట్స్ సురక్షితం గా ఉంచుకొనుటకు, అదేవిధంగా ఆర్థిక మోసానికి గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేసారు.

**పోలీసులతో మమేకం అవుతూ....**

అనంతరం పోలీస్ సిబ్బందితో మమేకమై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిబద్ధత, క్రమశిక్షణతో ఉద్యోగ నిర్వహణ విధులు నిర్వహించాలని, ప్రజలతో సత్సంబందాలు కలిగి ఉండి, గ్రామాలలో జరుగుతున్న నేరాలు మరియు అనుమానిత వ్యక్తుల కదలికలను సేకరించుటకు సూచనలు చేశారు. ఈ తనిఖీ లో రేంజ్ డీఐజీ తో పాటు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, డీఎస్పీ కె.ప్రమోద్, పాడేరు ఇన్స్పెక్టర్ డి. దీనబంధు, ఎస్సై ఎ.సూర్యనారాయణ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం రేంజ్ డీఐజీ పాడేరు లో గల ఎఎంఎస్,సి ఆర్ పీ ఎఫ్ సిబ్బంది తో సమావేశం నిర్వహించి కూంబింగ్ ఆపరేషన్స్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చేశారు.

అనంతరం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టే జీకేవీధి పోలీసు స్టేషన్ ని సందర్శించి అక్కడ గల సివిల్ పోలీసులతో,సిఆర్ పిఎఫ్ సిబ్బంది తో సమావేశం నిర్వహించి కూంబింగ్ ఆపరేషన్స్ లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రేంజ్ డీ ఐ జి పలు సూచనలు చేసారు.

## వైభవంగా సింహాద్రి నాధుని స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, డిసెంబర్, 19, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహ లక్ష్మీనరసింహస్వామి వారికి శాస్త్రోక్తముగా 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన, జరిగింది. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు

## 7వ వార్డులో ప్రభుత్వ కార్యాలయాలో చిత్రపటాలు ఏర్పాటు

### ఎమ్మెల్యే గంటా తనయుడు రవితేజ



మధురవాడ, డిసెంబర్, 19, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ 7వ వార్డు లో పర్యాటన చేసినప్పుడు ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటాలు లేవని తెలుసుకున్నారు. వెంటనే యువ నాయకులు గంట రవితేజ నాగోతి శివాజీ కి 7వ వార్డు లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో చిత్రపటాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వారి ఆదేశాల మేరకు 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ ఆదేశాల మేరకు గురువారం సునీల్ శర్మ కాలనీ ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలల్లో భారతదేశపు మిస్సైల మ్యాన్గా పేరు పొందిన ఏపీజే అబ్దుల్ కలాం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అలాగే ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాన్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలను నాగోతి శివాజీ తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా శివాజీ మాట్లాడుతూ ఇస్రో ఏరోస్పేస్ ఇంజనీర్గా పనిచేసిన భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచిన వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి ప్రయోఅగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషి చేశారు. కలామ్ ఎప్పుడు ప్రజల వ్యక్తిగా మెలిగారూ ప్రజలు కూడా కలామ్ను ఆదరించారు. అలాంటి గొప్ప మహానుభావుల్కెన అబ్దుల్కలాం ఆశయాలను ప్రతి విద్యార్థి గుర్తుపెట్టుకొని ఆయన్ని ఆదర్శ మూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సూకల్ చ్కెర్మన్ పెంకి శంకర్, వైస్ చ్కెర్మన్ లావణ్య జనసేన అభిమాని మజ్జి విజయ్కుమార్ హేమ రమణ, తల్లిదండ్రులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ద్రోణంరాజు సత్యనారాయణ జయంతి వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ద్రోణంరాజు సత్యనారాయణ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ప్రియాంక దండి ఆధ్వర్యంలో గురువారం జరిగాయి. స్థానిక సిరిపురం జంక్షన్ ద్రోణంరాజు సర్కిల్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ద్రోణంరాజు సత్యనారాయణ కాంగ్రెస్ వాదని ఆయన పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి ఉత్తరాంధ్ర ప్రజలకు అందించారని ఆమె పేర్కొన్నారు. వుడా చైర్మన్ గా ఎంవీపీ కాలనీ నిర్మాణం చేసారని, శాసనసభ్యునిగా, పార్లమెంట్ మరియు రాజ్యసభ సభ్యునిగా సేవలందించి చరిత్రలో చెరగని ముద్ర వేశారని, ఆయన ఆశయాలతో తామంతా ముందుకు సాగుతామని ప్రియాంక అన్నారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు పిరిడి భగత్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ద్రోణంరాజు సత్యనారాయణను ప్రజలు ఉత్తరాంధ్ర టైగర్ గా పిలుచుకునే వారానికి ఆయన ఉత్తరాంధ్రలో ఎందరో కార్యకర్తలు, నాయకులను తయారు చేసారని, ఆయన చూపిన దారిలో తామంతా నడుస్తామని తెలిపారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కే.వి సూర్యనారాయణ,28 వ వార్డ్ ప్రెసిడెంట్ గుర్రం కనకరాజు,సీనియర్ నాయకులు సోదాదశి సుధాకర్,కస్తూరి వెంకట్రావు,అప్పారావు, మహిళా నాయకురాలు కాండవ గాయత్రి,యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి,జోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలలో యూపిఎస్ సి - సివిల్ సర్వీసెస్ పై అవగహన సదస్సు



మాధవదార, డిసెంబర్, 19, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ - సివిల్ సర్వీసెస్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా మేజర్ ఎస్.పి ఎస్. ఒబెరాయ్ విచ్చేసారు.ఈ సందర్బంగా ఆయన విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో యూపీఎస్సీ నిర్వహించే పరీక్షల్లో సివిల్ సర్వీస్ పరీక్ష అత్యున్నతమైనది. ఈ పరీక్ష ద్వారా జిల్లా పరిపాలనాధికారిగా, రాష్ట్రానికి ప్రధాన అధికారికగా కూడా అవ్వొచ్చు అని తెలియజేసారు. అందుకే ప్రజాసేవ చేయాలనుకునే వారందరూ ఐ.ఎ.ఎస్ అవ్వాలని భావిస్తుంటారు అని అందుకు సన్నద్ధం అవుతుంటారు అని అయితే, యూపీఎస్సీ పరీక్ష రాస్తే ఐ.ఎ.ఎస్ ఆఫీసర్లు అయిపోవచ్చు అని చాలామంది భావిస్తుంటారు. కానీ, యూపీ ఎస్సీ పరీక్ష ఒక్క ఐ.ఎ.ఎస్ కోసమే కాదు,చాలా విభాగాలకు సంబంధించి అధికారుల నియామకానికి సంబంధించినది కూడా అని ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్, ఐ.ఎఫ్.ఎస్,ఐ.ఆర్.ఎస్. వంటి పోస్టులకు కూడా యూపీఎస్సీనే పరీక్ష నిర్వహిస్తోంది. అయితే, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తరువాత వచ్చిన ర్యాంకుల ఆధారంగా ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్, ఐ.ఎఫ్.ఎస్,ఐ.ఆర్.ఎస్ పోస్టులను కేటాయిస్తారు అని తెలియజేసారు. ఏ. పి. పి. ఎస్. సి కి సంబంధించి గ్రూప్ -1, గ్రూప్ -2, విభాగలకు సంబందించిన విషయాలను తెలియజేశారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ యూనియన్ పబ్లిక్ సర్వీ కమిషన్ - సివిల్ సర్వీసెస్ ఎంతో అత్యున్నత స్థానాలని అందిస్తున్నదని ఇందులో చేరిన వారికీ అత్యంత గౌరవం స్థానాలు దక్కుతాయని అయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మేజర్ ఎస్.పి ఎస్. ఒబెరాయ్ కి ధన్యవాదములు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వి. రామమూర్తి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు వల్ల విద్యార్థులు సక్రమమైన బాట వేసుకోగలుగుతారని అయన ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యఅతిధి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ప్లేసెమెంట్ ఆఫీసర్స్ మరియు విభాగధిపతుల పర్యవేక్షణలో నిర్వహించారు.

# భూముల మార్కెట్ విలువలు పెంపు కసరత్తు పూర్తి

## నేడు ప్రతిపాదిత ధరలు ప్రదర్శన - అభ్యంతరాలకు అవకాశం

ఆనందపురం, డిసెంబర్, 19, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భూముల మార్కెట్ విలువలు పెంపుపై అధికారులు చేసిన కసరత్తు పూర్తి అయింది. ఈ మేరకు కొత్తగా ప్రతిపాదించిన భూముల ధరల వివరాలతో కూడిన డ్రాఫ్ ను శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వెబ్ సైట్లో కూడా పరిశీలన నిమిత్తం ఉంచనున్నారు. ఈ మేరకు సవరించిన ధరలపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 24 వరకు ప్రజలు తెలియ జేయవచ్చు. అనంతరం ఈనెల 27న సవరించిన మార్కెట్ ధరల నివేదికను ప్రభుత్వానికి నివేదించి వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమలు జరపడానికి నిర్ణయించారు. కాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో ఉన్న మార్కెట్ ధరలకు ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో జరుగుతున్న లావాదేవీల ధరలకు చాలా చోట్ల పొంతన లేకుండా ఉంది. దీంతో పలు చోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుండగా మరికొన్న చోట్ల సాధారణ వ్యక్తులకు ప్రభుత్వ రుసుములు చెల్లింపు భారంగా మారింది. గతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడ వాస్తవంగా ఉన్న బహిరంగ మార్కెట్ విలువలను పరిగణలోకి తీసుకోకుండా మార్కెట్ విలువలను రూపొందించారని పలు ఆరోపణలు ఉన్నాయి. దీంతో రెవెన్యూ గ్రామ మంతటికీ ఒకే ధరను నిర్ణయించడం వలన రహదారులకి ఆనుకొని ఉన్న భూములకు, వ్యాపార రంగానికి పనికొచ్చే భూములకు, వ్యవసాయం చేసుకునే భూములకు, వ్యవసాయేతర భూములకు ఒకే ధర ఉంది. అలాగే లేఅవుట్ల విషయంలో కూడా చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. దీనివలన భూముల మార్కెట్ విలువలు లెక్కించడంలో సమతుల్యత దెబ్బతినడంతో కక్షిదారులు వ్యవసాయేతర భూములకు, వ్యవసాయ భూములకు ఒకేలాంటి రుసుములను చెల్లించవలసి వస్తోంది. దీని వలన వ్యవసాయ భూములు కొనుగోలు చేసిన రైతులకు రుసుముల చెల్లింపు భారంగా మారిందని అంటున్నారు. ప్రస్తుతం మాత్రం క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవంగా బహిరంగ మార్కెట్లో ఉన్న విలువలను పరిగణలో తీసుకొని మార్కెట్ విలువలను నిర్ణయించామని అధికారులు అంటున్నారు. అది ఎంతవరకు వాస్తవరూపం దాలుస్తుందో చూడవలసి ఉంది. కాగా ఆనందపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని వేములవలస, వెల్లంకి, పెద్దిపాలెం, ఆనందపురం, గంభీరం, లొడగల వానిపాలెం, బంటుబిల్లి వారికల్లాలు గ్రామాలలో గల వ్యవసాయ భూములు చాలా వరకు నివేశన స్థలాలుగా మారిపోయాయి. దీంతో ఆ గ్రామాలలో సెంట్లు విలువ, చదరపు గజం విలువ బాగా పెరిగే అవకాశం ఉంది. అలాగే మిగతా గ్రామాలలో కూడా ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువలు పై గరిష్టంగా 15 శాతం వరకు మార్కెట్ విలువలు పెరిగే అవకాశం ఉంది. కాగా రియల్ ఎస్టేట్ వ్యాపారం మంద గమనంలో ఉన్న ఈ దశలో భూముల మార్కెట్ విలువలను పెంచడం వలన దాని ప్రభావం క్రయ విక్రయాలపై పడే అవకాశం ఉందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మిందిలో ప్రభుత్వ ఇసుక సరఫరా కేంద్రం ప్రారంభం

### టన్నుకు వెయ్యి రూపాయలు చెల్లించి నేరుగా ఇసుకను పొందవచ్చును గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు





గాజువాక, డిసెంబర్, 19, ప్రభాతవార్త

టన్నుకు1000 రూపాయలు చెల్లించి నేరుగా మిందిలోని ప్రభుత్వ ఇసుక సరఫరా కేంద్రం నుంచి ఇసుకను పొందవచ్చునని ఏపీ టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గంలోని జీవీఎంసీ 68 వ వార్డు పరిధి మింది సమీపంలో ప్రభుత్వ ఇసుక డిపోను రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పల్లాశ్రీనివాసరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు తోవలేకుండా ఇసుకను సరఫరా జరుగుతుందని అన్నారు. ఇసుక పంపిణీ విధానంలో అవకతవకలు జరిగిందని తెలిస్తే తక్షణమే తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక ఎం ఆర్ ఓ తోట శ్రీవల్లి, గాజువాక సీఐ పార్థసారథి ఆర్.ఐ, వీఆర్వోలు, ఇసుక డిపో నిర్వాహకుడు నాగేందర్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే ద్రోణం రాజు సత్యనారాయణ జయంతి వేడుకలు

పెందుర్తి, డిసెంబర్, 19, ప్రభాతవార్తం



కాంగ్రెస్ నాయకుడు, స్వర్గీయ ద్రోణం రాజు సత్యనారాయణ జయంతి వేడుకలు విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సమీపంలో చిన్నముసిడివాడ గ్రామంలో ఉన్న ద్రోణం రాజు నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు అత్యంత ఘనంగా జరిపించారు. పెందుర్తి మండలం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్క రామునాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్క రామునాయుడు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు రాజకీయంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన ఏకైక నాయకుడు ఎవరైనా ఉన్నారంటే.... అందులో మొదటి వ్యక్తి ఒక్క ద్రోణం రాజు సత్యనారాయణ అని కొనియాడారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు, ఈ రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించడంలో ద్రోణం రాజు చురుకైన పాత్ర పోషించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముమ్మన మహాలక్ష్మి నాయుడు, రాపర్తి వాసు, ముమ్మన కనకారావు, కిలపర్తి చెల్లెమ్మ, అక్కిరెడ్డి రామారావు, ముచ్చకర్ల కిషోర్ మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## సౌత్ జోన్ ఫుట్బాల్ పోటీలకు గీతం జట్టు



విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త

కేరళలోని కాలికట్ విశ్వవిద్యాలయంలో ఎఐయు ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ నుంచి దక్షిణాది రాష్ట్రాల విశ్వవిద్యాలయాల మధ్య జరిగే సౌత్జోన్ ఫుట్బాల్ (పురుషుల) పోటీలలో పాల్గొనే గీతం విశ్వవిద్యాలయం జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా విభాగం డ్కెరెక్టర్ డాక్టఅ& యు విజయకుమార్ తెలిపారు. గీతం జట్టులో పి సృజన ఎ అరవిందరాజ్ ఎమ్ రిజర్డ్ , కె జనార్ధన్ , వి వెంకటరామ్, అబినవ్, అభితేజ్కుమార్, ఇ డేవిడ్ ఉజోమ, జ నిక్షిత్రెడ్డి, కుమార్ అర్మన్, రాహుల్సింగ్ వి రఘురామాన్, షెహనవాజ్, టి దివ్యాన్సు ఎ అఖిల్కుమార్ బి డేనియల్ ఆర్ వెంకటరమణ, సిహెచ్ సాయికుమార్, ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. గీతం జట్టు మేనేజర్ గా జియాద్ కోచ్గా ఎమ్ రాజ్కుమార్గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

## అవంతి ఇన్నిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ లో ఇండక్షన్ మీట్

విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త



అవంతి ఇన్నిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ లో గురువారం ఇండక్షన్ మీట్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బి ఫార్మసీ, ఫార్మా, ఎంఫార్మెసిలలో కొత్తగా చేరిన విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.బీ.వి.రాజు ఈ సందర్భంగా ఫ్యాకల్టీ ని విద్యార్థులకు పరిచయం చేశారు. అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ అవంతి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కాలేజీ విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ, తల్లిదండ్రులు పర్యవేక్షణ కలిగిన విద్యాసంస్థగా గుర్తింపు పొందిందని చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్స్ తయారీలో, ఫార్మసిస్టుల పాత్ర గురించి ఆయన వివరించారు. గౌరవ అతిథిగా హాజరైన ఆంధ్ర యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ మాట్లాడుతూ నెక్ ఏ ప్లస్ ప్లస్ గుర్తింపు పొందిన కాలేజీలో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి నీ ఇన్నిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ విద్యార్థులకు నాణ్యమైన విద్యా పరిశోధన యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.ఉమాశంకర్, హెచ్.ఓ.డి లు పాల్గొన్నారు.

## రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స

ఆరిలోవ, డిసెంబర్, 19, ప్రభాతవార్త

రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్స్ పీడియాట్రిక్ వైద్య నిపుణుల బృందం ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్నిట్యూట్ సహకారంతో కేవలం 33 వారాల నెలలో నిండిన కవల శిశువులను కాపాడే శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. కేవలం 1.5 కిలోల బరువు ఉన్న శిశువుకు పుట్టుకతో వచ్చే గ్లాకోమా తీవ్రమైన గుండె పరిస్థితిని గుర్తించారు. 14 రోజుల వయస్సులో, శిశువుకు పిడిఏ లిగేషన్ కార్డియాక్ సర్జరీ జరిగింది. ఈ సున్నితమైన ప్రక్రియ పుట్టిన తర్వాత నిర్వహించారు. పీడియాట్రిక్ కార్డియో థోరాసిక్ సర్జన్ డాక్టర్ చోహాన్ అభినవ్ సింగ్ రెయిన్బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్నిట్యూట్ ఇస్ శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఎల్ వి ప్రసాద్ వైద్యులు డాక్టర్ దివ్య దంగేటి, డాక్టర్ శివాని కొడాలి 24 గంటల్లో శిశు వుకు రెండు కళ్ళకు గ్లాకోమా శస్త్ర చికిత్స నిర్వహించి శాశ్వత అంధత్వాన్ని నివారించడంలో సహాయపడ్డారు. తమ బిడ్డ క్లిష్ట పరిస్థితులను నైపుణ్యంగా ఎదుర్కొని త్వరితంగా నిర్ణయాలు తీసుకొని బిడ్డలా జీవితాలను కాపాడినందుకు తల్లితండ్రులు అమితానందం పొంది వైద్య బృందాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సదుపాయాలు లేక ఇబ్బందులు పడిన దివ్యాంగులు.



పద్మనాభం, డిసెంబర్, 19, ప్రభాతవార్త

మండలంలో రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ.డి.బి.ఐ.బ్యాంకు సహాయంతో నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల అసెస్మెంట్ శిబిరానికి హాజరైన దివ్యాంగులకు సదుపాయాలు కల్పించడంలో అధికారులు, అధికార పార్టీ నాయకులు విఫలమయ్యారు. దీంతో దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడ్డారు.మండల అధికారులు ముందుగా సరైన సమాచారం ఇవ్వకపోవడంతో దివ్యాంగులు కొన్ని ధృవపత్రాలు తీసుకురాలేకపోయారు. దీంతో వారు ఇళ్లకు తిరిగి వెళ్లిరావడానికి నానా అవస్థలు పడ్డారు.అలాగే శిబిరంలో కౌంటర్లును అందుబాటులో పెట్టకపోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే మధ్యాహ్నం దివ్యాంగులకు భోజనం సదుపాయంను కూడా ఏర్పాటు చేయకపోవడంతో అర్థాకలితో ఇంటిముఖం పట్టారు.ఉపకరణాలు అవసరమైన సుమారు నూట ఏబై మంది దివ్యాంగుల పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ శిబిరాను సందర్శించిన ఎంపీపీ కె.రాంబాబు అరకొర సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంత శిబిరానికి మాజీ జెడ్పీటీసీ దామోదరరావు తప్ప కూటమి నాయకులు హాజరుకాకపోవడం శోచనీయం. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఎ.డి.మాదవి,వైస్.ఎంపీపీ. రాజేశ్వరి,హెచ్.ఎం. సన్యాసిరావు పాల్గొన్నారు.

# ఐటీడీసీ లోగో ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్న

### - అంతర్జాతీయ సంప్రదాయ నృత్య సమ్మేళనం

జగదాంబ, డిసెంబర్, 19, ప్రభాతవార్త



కూచిపూడి నాట్య పతాక ఆవిష్కరణ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని విశాఖలో కనీవినీ ఎరుగని రీతిలో 27,28,29 తేదీలలో జరుగనున్న ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ డ్యాన్స్ కాంగ్రెస్(ఐటీడీసీ) లోగో రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం నర్సీపట్నంలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఐటీడీసీ వ్యవస్థాపకులు, ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక సంపాదకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్(గౌడ్), రైటర్స్ అకాడెమీ చైర్మన్, ఐటీడీసీ ముఖ్య సలహాదారు వి.వి. రమణ మూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాబాగార్డెన్స్లోని అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో ఈ మూడు రోజుల ఇంటర్నేషనల్ డ్యాన్స్ కాంగ్రెస్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడో రోజు ఉత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసే మహా బృంద నృత్యంలో పాల్గొనే కళాకారుల్ని అభినందించడానికి, నిర్వాహకుల తరఫున ఆయా అవార్డులు బహూకరించడానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు అంగీకరించారు. భావి తరాలకు సంప్రదాయ నృత్యాల ఔన్నత్యాన్ని చాటిచెప్పే సమున్నతమైన ఈ తరహా ఉత్సవాలు సాంస్కృతి సేతువులుగా స్పీకర్ అభివర్ణించారు. భారత దేశం నలు చెరగుల నుంచి, ఇంగ్లండ్, దుబాయి, శ్రీలంక వంటి ఇతర దేశాల నుంచి సుప్రసిద్ధ సంప్రదాయ నృత్య కళాకారులు ఈ కార్యక్రమంల పాల్గొననున్నారు. నృత్య పోటీ ప్రదర్శనలు, పేపర్ ప్రజెంటేషన్లు, సెమినార్లు, వర్క్షాపులు, బహుమతి ప్రదానాలు వంటి భిన్నమైన అంశాలు ఈ మూడు రోజుల ఉత్సవంలో చోటు చేసుకోనున్నాయి. మూడు రోజుల ఉత్సవం ముగింపు సందర్భంగా వుడాపార్కుకు ఆనుకొని ఉన్న ఎంజీఎం పార్కులో 1500 మంది పైచిలుకు నాట్య కళాకారులచే ఏర్పాటు చేసే భారీ వేదికపై బ్రహ్మాంజలి మహా బృంద నృత్య ప్రదర్శన కార్యక్రమానికి తలమానికంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## యూనికోడ్ ట్రాన్స్ఫర్మేషన్ ఫార్మాట్ రూపకల్పన

పెందుర్తి, డిసెంబర్, 19, ప్రభాతవార్త



పదవ తరగతి విద్యార్థుల కొరకు యుటిఎఫ్ రూపొందించి డీఈవో శ్రీ ఎన్ ప్రేమ్ కుమార్ చేత ఆవిష్కరించబడినది, పదవ తరగతి మోడల్ పేపర్ ఈరోజు జడ్పీ హైస్కూల్ శాంతి నగరం నందు గణితం ఉపాధ్యాయుని అయిన శ్రీమతి పి ఎస్ ఎల్ దేవి ఆర్థిక సహాయంతో పదవ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఉప్పులూరి శ్రీవాణి చేతుల మీదుగా అందజేశారు. అలాగే వందరోజుల ప్రణాళికలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ లో పోషకాలతో కూడిన అల్పాహారాన్ని విద్యార్థులకు శ్రీమతి పిఎస్ఎల్ దేవి, (గణితం) శ్రీమతి పి. శోభారాణి ( గణితం), శ్రీమతి ఎం. వై. సీతా వరలక్ష్మి (భౌతిక శాస్త్రం) మరియు శ్రీ ఇ.పి. కెనడి (జీవశాస్త్రం) వారి ఆర్థిక సహాయంతో పిల్లలకు అందజేయుచున్నారు.

## జి ఓ 301 ద్వారా గాజువాక భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

### -రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, డిసెంబర్, 19, ప్రభాతవార్త



జి ఓ 301 ద్వారా గాజువాక భూ సమస్యకు శాశ్వత పరిస్కారానికి కృషి చేస్తున్నట్లు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 67వ వార్డ్ కొత్త గాజువాక హైస్కూలు ప్రాంగణంలో గురువారం మండల తహశీల్దార్ శ్రీవల్లి అధ్యక్షతన నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో ముఖ్య అతిథిగా పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. గతంలో తీసుకొచ్చిన జీవోలకి,తెదేపా హయాంలో తెచ్చిన జీవోలకి గల వ్యత్యాసాన్ని వివరించారు. 301 ద్వారా 6000 మందికిలబ్ధిదారులకు అన్ని విధాలా ప్రయోజనం చేకూరుతుంది దరఖాస్తు చేసుకొని పట్టారని వారికి అతి త్వరలోనే 301 జీవో రీ ఓపెన్ చేసి పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. రిజిస్ట్రేషన్ కు301 పట్టానే ప్రమాణికమని ఆయన స్పష్టం చేశారు. ఎం ఆర్ ఓ తోట శ్రీవల్లి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్,బివిఎన్ పాత్రుడు ఉరుకూటి చందు,గాజువాక మండల రెవెన్యూ సిబ్బంది,సచివాలయ సిబ్బంది వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## గీతంలో ప్రముఖ శాస్త్రవేత్త ప్రదీప్ ప్రసంగం

విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త



ప్రముఖ రసాయన శాస్త్రవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత ఐఐటి చెన్నై సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ టి ప్రదీప్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించారు. దాదాపు 100కు పైగా ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు పొందిన డాక్టర్ ప్రదీప్ త్రాగు నీటి జలాలను శుద్ధి చేసే పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంతో పాటు పంటలలో వినియోఅగించే క్రిమ సంహరకాలను దిగుబడి అనంతరం తొలగించే సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించారు. దాదాపు 550కి పైగా పరిశోధన పత్రాలను వెలువరించిన డాక్టర్ ప్రదీప్ శాంతి స్వరూప్ భట్నాగర్ వంటి ప్రతిష్టాత్మక అవార్డుతో పాటు బిఎమ్బిర్ల సైన్సెప్రైజ్ చేసి బోస్ నేషనల్ ఫెలోషిప్ఇండియా నానోటెక్ ఇన్నోవేషన్ అవార్డులను సహితం అందుకున్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తరుపున గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ తదితరులు డాక్టర్ ప్రదీప్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛమైన త్రాగు నీటి జలాలను అందించడానికి నూతన పదార్థ విజ్ఞానం ఆధారంగా తాను రూపొందించిన సాంకేతిక పరిజ్ఞానం గురించి పరిశోధకులకు వివరించారు. అనంతరం స్కూల్ ఆఫ్ సైన్స్ పరిశోధకులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్దాస్ గీతం విశిష్ట ప్రొఫెసర్ మూర్తి ప్రయోఅగ శాలల అధిపతి ప్రొఫెసర్ బివిఆర్ టాటా గీతం ఫ్యాకల్టీ డవలప్మెంట్ సెల్ డ్కెరెక్టర్ ప్రొఫెసర్ జివిఆర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ పాయింట్ వివో ఎక్స్ 200సిరీస్ మొబైల్ లాంచింగ్



విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త

వివో ఎక్స్ 200సిరీస్ మెఒబ్కెల్ లాంచింగ్ సెల్ పాయింట్ లో గురువారం జరిగింది. వివో ఎక్స్ 200సిరీస్ మెఒబ్కెల్ ఘనంగా లాంచ్ అయ్యింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ నియెఆజకవర్గం ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు), దక్షిణ నియెఆజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సెల్ పాయింట్ చ్కెర్మన్ మెఆహన్ప్రసాద్ పాండే ఎండి, బాలాజీ పాండ వివో సభ్యులు ఎస్ బి బి సతీష్కుమార్ ఎస్ కె ఆజాద్ ఆర్సియం నాగవంశీకృష్ణ ఆర్ ఎం పి సూర్యరావు, ఏ ఎస్ ఎం వివో సభ్యులు పాల్గొన్నారు. ఈ ఫోను ప్రత్యేకతలు భారతదేశము తొలి 200 ఎంపీ జెడ్ ఈ ఐ ఎస్ ఎస్ అప్పు టెలిఫోన్ ఫోటో కెమెరా ఇండియా ఫస్ట్ సిమి సాలిడ్ స్టేట్ బ్యాటరీ ఎక్స్ 200 సిరీష్ జెడ్ ఈ ఐ ఎస్ ఎస్ మాస్టర్ కలర్ డిస్ప్లే విత్ కవర్డ్ క్యూర్ ఐ ప్రొటెక్షన్ డిస్ప్లే వున్నాయన్నారు.





## టిడిపి కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన గండి బాబ్జి

- వార్త 6లో..



# వ్యవసాయంపై.. ప్రతి ఒక్కరూ.. దృష్టిసారించాలి

## రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం డిసెంబర్, 19, ప్రభాతవార్త**

గురువారం నాతవరం మండలంలోని మర్రిపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు ను ఆయన ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయంతో పండించిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 16వందల కోట్లు డబ్బులు ఎగ్గొట్టిందని అన్నారు. ఆ సొమ్మును రైతులకు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చెల్లించిందన్నారు. గత ప్రభుత్వంలో నాతవరంలో ధాన్యం చోడవరం వెళ్లి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉండేదని ఇప్పుడు భిన్నంగా ఏ మండలంలో పండించిన ధాన్యాన్ని ఆ మండలంలోనే అమ్ముకునే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. నాతవరం మండలంలో ఎనిమిది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లకుండానే వాట్సాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం ఇచ్చిన 48 గంటల్లోనే ధాన్యం తాలుకా సొమ్ము ప్రభుత్వం రైతు ఖాతాలో జమ చేస్తుందని చెప్పారు. అలాగే ప్రతీ ఒక్కరు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించి ఆర్థికంగా ఎదగాలని కోరారు. తాండవ జలాశయ చైర్మన్ గా కరక సత్యనారాయణను నియమించామని ప్రకటించారు. రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. అలాగే పోలవరం కాలువ నుంచి తాండవ జలాశయం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తెచ్చేం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సముచిత వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఏ వేణుగోపాల్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మోహన్ రావు, మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపిపిలు పారుపల్లి కొండబాబు, సింగంపల్లి సన్యాసిదేముడు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన వీర సూరి చంద్ర, బిజెపి మండల నాయకులు త్రినాథ్, వ్యవసాయాధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర ఎన్నికల జాబితా పరిశీలకులు ప్రవీణ్ కుమార్



**విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త**

ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తప్పులు జరగకుండా చూసుకోవాలని రాష్ట్ర ఎన్నికల జాబితా పరిశీలకులు, మైన్స్ అండ్ మీద జియాలజీ కమిషనర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానికంగా ఉన్న జనాభాకు, ఓటర్లకు మధ్యనున్న వ్యత్యాసానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే వినతులకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలన్నారు. గరువారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఓటరు జాబితా సంక్షిప్త సవరణ -2025 ప్రక్రియపై సమీక్షించారు. పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఉన్నత స్థాయి అధికారుల నుంచి కింది స్థాయి అధికారుల వరకు సరైన సమాచార మార్పిడి ఉండాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకుంటూ వెళ్లాలని, వారి సలహాలను, సూచనలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో భాగంగా జిల్లాలో చేపట్టిన చర్యలను కలెక్టర్ వివరించారు. తాజాగా అక్టోబర్ 29న ప్రచురించిన డ్రాఫ్ట్ ప్రకారం జిల్లాలో 20,14,236 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జెండర్ రేషియో 1027 ఉండగా, జీపీ రేషియో 752 ఉందని వివరించారు. అక్టోబర్ 29వ తేదీ తర్వాత 4,275

మిగిలింది 6లో..



# గంజాయి అక్రమ రవాణా అరికట్టాలి

## గంజాయి రవాణా చేసి తప్పించుకు తిరుగు తున్న నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలి: పాడేరు పోలీస్ స్టేషన్

## వార్షిక తనిఖీల్లో విశాఖ రేంజ్ డీ ఐ జి గోపీనాథ్ జట్టి

**పాడేరు, డిసెంబర్, 19, ప్రభాతవార్త**

విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి వార్షిక తనిఖీల్లో భాగంగా పాడేరు పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించి తనిఖీ నిర్వహించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తో కలిసి పాడేరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. డీఐజీ కి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ,పాడేరు సబ్ డివిజన్ డీఎస్పీ కె.ప్రమోద్, పాడేరు పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. దీనబందు,

వివరాలు 6లో..

# జమిలి ఎన్నికల బిల్లు కమిటీలో అనకాపల్లి ఎంపీకు చోటు



**జేపీసి లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం రమేష్ పేరును ప్రకటించిన కేంద్ర న్యాయశాఖమంత్రి అర్జున్ రాం మేఘ్వాల్.**

అనకాపల్లి, డిసెంబర్ 19, ప్రభాత వార్త : దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణల బిల్లుపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ( జేపీసి ) లో ఆంధ్రప్రదేశ్ నుండి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ గారిని నియమించినట్లు గా బుధవారం రాత్రి లోక్ సభ సచివాలయం వెల్లడించింది. ఈ కమిటీలో ఉభయసభలకు చెందిన 31 మంది సభ్యులు ఉంటారు. లోక్ సభకు చెందిన 21 మంది సభ్యుల పేర్లను బుధవారం న్యాయశాఖమంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ ప్రకటించారు. లోక్ సభ లో ఆంధ్రప్రదేశ్ నుండి సీఎం రమేశ్ తో పాటు జీఎం హరీశ్ బాలయోగి, వల్లభనేని బాలశౌరి కమిటీ లో ఉన్నారు. రాజ్యసభ నుంచి పది మంది సభ్యులు ఉన్న నేపథ్యంలో వారి పేర్లను గురువారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.



## 'యూనియన్ నారీ శక్తి' పథకంపై అవగాహన సదస్సు

- మిగతా 6 లో.

# జనవరి 4న విశాఖలో నావికాదళ విన్యాసాలు





## ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

## కార్యక్రమానికి హాజరుకానున్న కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విశాఖపట్నం, డిసెంబర్, 19, ప్రభాతవార్త**

ఏటా డిసెంబర్ 4న జరిగే నేవీ డేను ఈ సంవత్సరం విశాఖలో కాకుండా ఒరిస్సా తీరంలో జరిగిన సంఘటన తెలిసిందే . తూర్పునౌకాదళ ప్రధాన కేంద్రంగా ఉన్న విశాఖలో నేవీ డే నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందువలన జనవరి 4వ తేదీన విశాఖ వేదికగా నావికాదళ విన్యాసాలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏర్పాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం కలెక్టరేట్ లో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారని అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు.భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధాన వేదిక సమీపంలో గ్రీన్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందీ రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ క్రమంలో అన్ని విభాగాల అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన చేసి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి సదుపాయం కల్పించాలని, వేడుకలను సౌకర్యవంతంగా వీక్షించేలా ఎక్కడికక్కడ ఎల్.ఈ.డి. స్క్రీన్లను ఏర్పాటు చేయాలన్నారు. జనవరి 4 సాయంత్రం ఆర్.కె. బీచ్ ప్రాంతంలో ఓపీ డెమో జరుగుతుందని, వాటితో పాటు లేజర్ షో, డ్రోన్ షో, నౌకల పైనుంచి విన్యాసాలు కూడా ఉంటాయని నేవీ అధికారులు పేర్కొన్నారు.

జనవరి 02వ తేదీన ఫుల్ రిహార్సల్స్

వివరాలు 6లో..

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ టీమ్

ఎటపాక, డిసెంబర్ 19, ప్రభాతవార్త



నెల్లి పాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ టీమ్ సభ్యులు డాక్టర్ రమేష్ బాబు, ట్రైబల్ ప్రోగ్రాం ఆఫీసర్, కన్సల్టెంట్ రాజ్ కిరణ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వాటిలోని వసతులు పరిశీలించారు. అలానే అన్ని రికార్డులు కూడా పరిశీలించారు. అనంతరం వారు స్థానిక ఉన్నత పాఠశాలను సందర్శించి ఆర్.బి.ఎస్. కె.కార్యక్రమం స్క్రీనింగ్‌ని క్రాస్ చెకింగ్ చేశారు. నెల్లి పాక గ్రామ సందర్శనలో అంటువ్యాధులు దీర్ఘకాలిక వ్యాదుల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ విష్ణు ప్రియ, పి.హెచ్.ఎన్. అరుంధతి, పి.హెచ్.సి. సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది ఏ.ఎన్.ఎం.లు, హెల్త్ అసిస్టెంట్ లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రింతాడలో రెవెన్యూ సదస్సు

గూడెంకొత్తవీధి డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండలంలో పట్టాదారులు విక్రయించుకున్న భూములకు రిజిస్ట్రేషన్లు పక్కాగా జరిపిస్తామని తాసిల్దార్ టి.రామకృష్ణ తెలిపారు. గురువారం రింతాడ పంచాయితీ గ్రామ సచి వాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆయన హాజరై మాట్లాడుతూ భూమి రిజిస్ట్రేషన్ అనేది రిజిస్ట్రేషన్ చట్టం 1908 సెక్షన్ 17 ప్రకారం నిర్వహిం చబడుతుందన్నారు. మండలంలో సాగు భూముల అమ్మకం, కొనుగోలు జరిగినా రిజిస్ట్రేషన్ తప్పనిసరి గా చేయించుకోవాలని అన్నారు. దీనివల్ల ప్రభుత్వ రికార్డుల్లో భూమి కొనుగోలు దారు పేరు నమోదు అయి ఆభూమికి అధికారిక యజమాని అయ్యేందుకు వీలుందని తెలిపారు.భూమి కొనుగోలు చేసే సమ యంలో తెల్ల కాగితంలో కాకుండా స్టాంపు దస్తావేజులపై గ్రామస్తుల సమక్షంలో ఇరు అంగీకారాలతో రాయించుకుంటే ఆ పత్రాలు భూమి రిజిస్ట్రేషన్ కు పరిగణింపబడతాయన్నారు. పంచాయతీలో రెవెన్యూ గ్రామాల నుండి రెవెన్యూ సదస్సుకు వచ్చిన రైతులకు భూమి రిజిస్ట్రేషన్ గురించి క్షుణ్ణంగా వివరించారు. భూ సమస్యలపై పట్టాదారుల నుండి ఆర్జీల స్వీకరించారు. భూమి రిజిస్ట్రేషన్ పద్ధతి గురించి అర్థమయ్యే రీతిలో ఉపన్యాసించిన తహసీల్దార్‌ను తెదేపా, వైసీపీ, సిపిఎం పార్టీ నాయకులు అభినందించారు. రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ దుమ్మంతి సత్యనారాయణ, ఆర్ఐ మహదేవ్, సీనియర్ అసిస్టెంట్ చిన్నయ్య పడాల్, మండల సర్వేయర్ శ్రీను, వీఆర్వో సురకత్తి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరున అరకు ఉత్సవం..

పాడేరు,డిసెంబర్19,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెలాఖ రున అరకు ఉత్సవంను నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. అరకు ఉత్సవం ఏర్పాట్లుపై కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గురువారం అధికా రులతో సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ మూడు రోజులు అరుకు ఉత్సవాన్ని విజవంతంగా నిర్వ హించడానికి అవసరమైన ప్రణాళి కలు సిద్ధం చేయాలని ఆధికారులకు సూచించారు. పట్టణంలో సుం దరంగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉత్సవం ప్రాంగణంలో వివిధ స్టాల్స్ పెట్టా లని అన్నారు. మూడు రోజుల ఉత్సవం నిర్వహించడానికి వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పా టు చేయాలని చెప్పారు. వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మారథాన్, చిత్రలేఖనం, రంగోలి, కార్నివాల్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గులాబీల ప్రదర్శన, హాట్ ఎయి ర్ బెలూన్, ఎగ్జిబిషన్ స్టాల్స్, కాఫీ రుచుల పోటీలు, గిరిజన కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేయాలని అన్నారు. పర్యాటకులకు మంచి అనుభూతి కలిగే విధంగా ఉత్సవం నిర్వహణ ఉండాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్, అరకు వ్యాలీ తాహశీల్దార్ ఎం.వి.వి.ప్రసాద్, ఎం.పి.డి.ఓ ఎ.లవరాజు, మ్యూజియం మేనేజర్ మురళీ కృష్ణ, జిల్లా టూరిజం అధికారి జి.దాసు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు ఎంఈఓ-2గా నాగభూషణం

కొయ్యూరు, డిసెంబర్19, ప్రభాతవార్త



మండల విద్యాశాఖ అధికారి-2గా కె.నాగభూషణం నియమతులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండల విద్యాశాఖాధికారి-1 రాంబాబు సమక్షంలో స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అటుపై ఎంఈఓ-2 గా నాగభూషణం బాధ్యతలు స్వీకరించిన విషయాన్ని ఎంఈఓ-1 రాంబాబు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్‌కి తెలియజేశారు. నూతనంగా ఎంఈఓ 2గా బాధ్యతలు స్వీకరించిన నాగభూషణం మాట్లాడుతూ మండలంలో పాఠశాలల సక్రమ పనితీరు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి ఎంఈఓ-1 రాంబాబుతో కలిసి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం..

డుంబ్రిగుడరూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సుల ద్వారా 45 రోజుల్లోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్మమని రెవెన్యూ సదస్సు స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి నందు అన్నారు. ఈ మేరకు గురు వారం, సోవ్వా, కొల్లాపూటు పం చాయితీలో పనసవలస, కరకావలస గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ముందుగా రాష్ట్ర ముఖ్య మంత్రి అందించిన సందేశాన్ని ప్రజలకు మండల రెవెన్యూ ఇన్చార్జి తాసిల్దార్ ముసిద్ చదివి వినిపించారు. ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను స్థానిక సర్పంచ్‌తో పాటు సంబంధిత అధికారులు స్వీకరించారు. అదేవిధంగా తహసిల్దార్ ముజిబ్ మాట్లాడుతూ ఈనెల 6 నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు జనవరి 8వ తేదీ వరకు 33 రోజులపాటు ఆయా పంచాయితీల గ్రామాలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సులో వచ్చిన ఆర్జీలను 45 రోజుల్లో పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కార్యశరణ రూపొందిస్తుందన్నారు. ఈ సదస్సులో 11 అర్జీలు మాత్రమే స్వీకరించడం సంతోషకరమన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ అవకాశాన్ని భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. వీఆర్వో శెట్టి రవి, సర్వే యార్ సంజీత, మాజీ సర్పంచ్ జి.సుంద ర్రావు, ఉప సర్పంచ్ భీమన్న, వార్డు సభ్యులు రాజు, జగబంధు, నాగేశ్వరరావు, సుందర్, గ్రామ పెద్దలు నూకన్న, చిరంజీవి, నేచర్ సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ సింహాచలం, మండల సర్వేయర్ చిరంజీవి, శంకర్, విఆర్ఓ అనిల్, మస్రు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదు..

చింతపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



అనంతపురం ఎంపీ వాఖ్యాలపై గిరిజన నాయకులు ఎందుకు స్పందించడం లేదని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు ప్రశ్నించారు. తెదేపాకు చెందిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్‌లో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఉన్న బోయ వాల్మీకిలను గిరిజన జాబితాలో కలపాలని డిమాండ్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్ వాల్మీకులంతా ఒక ప్రాంతంలో ఎస్టీలుగా, మరో ప్రాంతంలో బీసీలుగా ఉన్నారని అన్నారు.షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న వాల్మీకులు, రాయలసీమ లాంటి మైదాన ప్రాంతాలలో ఉన్న బోయ వాల్మీకులు వేరని, ఎస్టీ వాల్మీకులకు, బోయ వాల్మీకులకు ఎటువంటి సంబంధాలు లేవని, ఆచార వ్యవహారాలలో, సంస్కృతి, సాంప్రదాయాలలో ఎటువంటి సమానత్వం లేదని గతం నుండి ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి చెబుతుందని, బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలపాలని 2017లో తెదేపా, 2023లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాలు ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపించాయని 2024 సాధారణ ఎన్నికలు ముందు కూడా తెదేపా నేత నారా లోకేష్ బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలుపుతామని వారికి హామీ ఇచ్చారని, ఏ గిరిజనేతర పార్టీ కానీ, ప్రభుత్వం కానీ బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలపొద్దని అనడం లేదు. అయా పార్టీలలో ఉన్న గిరిజన జాతికి చెందిన పెద్ద, పెద్ద నాయకులు కూడా మాట్లాడంలేదంటే అర్ధమేంటని, బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలిపితే ఆయా పార్టీలలో నిజమైన గిరిజన నాయకులకి అవకాశం ఉంటుందా అని ప్రశ్నించారు. గతంలో ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే మాదిగలు ఎస్టీ వాల్మీకి హెూదా కావాలని పెద్ద ఎత్తున ర్యాలీ చేసినప్పుడు కూడా నాయకులు స్పందించలేదని రాజకీయ నాయకులు, సంఘ నాయకులు మాట్లాడకపోతే సామాన్య ప్రజానీకం మాట్లాడతారా అని ఆయన ప్రశ్నించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గృహహింస చట్టంపై అవగాహన

అరకులోయ, డిసెంబర్ 18, ప్రభాతవార్త




అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో గురువారం కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు నేషనల్ జెండర్ క్యాంపెయిన్ నయి చెత్నా కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ డా.కె. భరత్‌కుమార్ నాయక్ అధ్యక్షతన గృహహింస చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఒక గొప్ప చట్టం గృహహింస చట్టం అన్నారు. ఈ గృహ హింస చట్టంపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. కాగా కార్యక్రమంలో స్థానిక మహిళా పోలీసులు వి.జయలక్ష్మి, జే.పద్మలు పాల్గొని గృహహింస చట్టంపై అవగాహన కల్పిం చారు. 2005 గృహహింస చట్టం గురించి విద్యార్థులకు వివరించి గృహహింసకు గురైన వారి కొరకు హింసను నివారించటం, బాధితులకు రక్షణ కల్పించి జీవితంలో నిలదొక్కుకు నేందుకు సాయపడటం, దోషులను శిక్షించటం వంటి అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తుందని తెలియ పరిచారు. ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులందరూ గృహహింస పైన అవగాహన కలిగించుకొని, తెలుసుకున్న విషయాలను గిరి గ్రామాల్లో ఉన్న ప్రజలకు అవగాహన కలిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం మంత్రి రాజీనామా చేయాలి..

పాడేరు,డిసెంబర్19,ప్రభాతవార్త

భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానిస్తూ పార్లమెంట్లో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసినవాఖ్యలు జాతి వ్యతిరేకమైనవిగాను అంబేద్కర్ ను అవమానించే విధంగా ఉన్నాయని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందనీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మాన పడాల్ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అవమానకరమైనటువంటి వాక్యాలు చేసినందుకు కేంద్ర హెూం మంత్రిపై చర్యలు తీడుకోకుండా ప్రధానమంత్రి రంగంలోకి దిగి అమిత్ షా ను సమర్థించడం అత్యంత దారుణమని పార్లమెంట్లో హెూం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ 100 మంది 100 సార్లు అంబేద్కర్ ని జపించే కన్నా దేవున్ని ప్రార్థిస్తే 7 సార్లు స్వర్గానికి పోయి రావచ్చని అమిత్ షా చేసిన వాక్యాలు కేవలం అంబేద్కర్ని అవమానించడమే కాదు మత విద్వేషాలు పెంచి ప్రజల్లో ద్వేషాన్ని ప్రేరేపించే విధంగా ఉందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులను జాయింట్ డైరెక్టర్ తనిఖీలు

రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త



మండలంలో గల మూడు ప్రభుత్వ ఆసుపత్రుల ను గురు వారం రాష్ట్ర మాతా శిశు ఆరోగ్య విభాగ జాయింట్ డైరెక్టర్ డా.రత్నావళి ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ముందుగా జడ్డంగి పి.హెచ్.సిని తనిఖీ చేసారు. పి.హెచ్.సిలో వైద్యపరీక్షలకు వచ్చిన గర్భిణీ పెద్దాడ చక్రవేణి ను ఆమె చూసి హెచ్.బి తక్కువగా ఎందుకు ఉందని, ఏ చర్యలు తీసుకొంటున్నారని ఏ.ఎన్.ఎం. మంగని అడగటం జరిగింది. ఆపరేషన్ థియేటర్‌లో ఆటో క్లవ్ మిషన్, గ్రీన్ క్లాత్‌లు, ప్రతీ చోట నేమ్ బోర్డులు లేకపోవడం, మరుగుదొడ్లు, పరిసరాలు శుభ్రత సరిగాలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. ల్యాబ్, జనరల్ వార్డులను పరిశీలించారు. ఏఎన్.యంలు, ఎం.ఎల్.హెచ్.పి.లు క్షేత్రస్థాయిలో అందిస్తున్న వైద్య సేవలను ఆరా తీశారు. పి.హెచ్.సి లో ప్రసవాలు సంఖ్య తగ్గడానికి కారణాలు ఏమిటని అడగటం జరిగింది. గత ఆరు నెలలుగా జరిగిన ప్రసవాల రికార్డులను చూసారు. బర్త్ వెయిటింగ్ హాలు లేకపోవడం ప్రధాన కారణమని వైద్య సిబ్బంది ఆమెకు తెలిపారు. పి.హెచ్.సి.చుట్టూ అసంపూర్తి ప్రహరీ గోడ, లోదొడ్డి సబ్ సెంటర్ కు నేటికీ మందులు మంజూరు కాలేదని, నైట్ వాచ్ మెన్, కంటినిజెంట్ వర్కర్, సిబ్బంది క్వాటర్స్ కాకుండా 17 అంశాలను గుర్తించి నమోదు చేసుకున్నారు. రాజవొమ్మంగి పి.హెచ్.సి అన్ని విభాగాలను తనిఖీ చేసి లోపాలు ఎందుకు ఉన్నాయని అరా తీశారు. రాజవొమ్మంగి జడ్పీ హైస్కూల్-ాలో పదోతరగతి విద్యార్థినులకు అందుతున్న వైద్య సేవలను అడగటం జరిగింది. లాగరాయి పి.హెచ్.సి ని తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే ప్రభుత్వ లక్ష్యం పై సమస్యలను తెలుసు కొనేందుకు తనిఖీలు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఏ.ఎన్.ఎం.లు ఖాళీలు, గైనిక్ సమస్యలను తెలుసుకుంటున్నట్లు వివరించారు. వివరాలు కమీషనర్ దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. కార్యక్రమంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్ ప్రవర్ష, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, వైద్యాధికారులు డా. యామిని ప్రియ, డా.నాగార్జున, డా.సుష్మ, డా.నాగార్జున, సి.హెచ్.ఓలు పద్మావతి, దైవకృపాచార్యులు, యం.పి.హెచ్.ఇ.ఓ లక్మనరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిహామీ ద్వారా సాగునీటి సమస్యకు పరిష్కారం..

రాజవొమ్మంగి, డిసెంబరు 19, ప్రభాతవార్త



ఉపాధి హామీ ద్వారా సాగునీటి కాలువ లోపల ప్రక్కన తుప్పలు, పిచ్చిమొక్కలను తొలగించి కాలువను పూర్తిగా శుభ్రం చేసే పనులు వేగంగా జరుగుతున్నాయి. జడ్డంగి మడేరు ఆనకట్ట కుడి కాలువ సాగునీరు రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాలకు చెందిన 1,400 ఎకరాలు సాగు భూమికి నీరు అందాల్సి ఉంది. దట్టంగా చెట్లు, పిచ్చి మొక్కలు అల్లు కోవడంతో సాగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుంది. ఉపాది ద్వారా జడ్డంగి, చెరుకుంపాలెం పంచాయతీలకు చెందిన ఉపాధి వేతనదారులతో పనులు చేయిస్తున్నట్లు ఏ. పి.ఓ సురేష్ కుమార్ అన్నారు. గురువారం పనులను ఏ. పి.ఓ పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఏ. పి.ఓ సురేష్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశ్వరరావు , వేతనదారులు పాల్గొన్నారు.

## పేదలకు రగ్గుల పంపిణీ చేసిన దేవరపల్లి తాతాజీ

బోర్నగూడెం ఆశ్రమ పాఠశాలలో ఆఫీసు సబార్డినేట్‌గా పనిచేస్తున్న దేవరపల్లి తాతాజీ ప్రతి ఏడాది చలి కాలంలో సేవారధి స్వచ్ఛంద సేవకుల రాజవొమ్మంగి వారి ద్వారా పేదలకు రగ్గులు పంపిణీ చేస్తున్నారు. కొయ్యూరు సమీపంలోని శనివారంపాడు గ్రామంలోని కొందు కుటుంబాలకు చలి రగ్గులు గురువారం పంపిణీ చేశారు. తాతాజీ లా స్వచ్ఛంద సహాయం చేయాలనుకునే వారు మా సేవారధి స్వచ్ఛంద సేవకులు, రాజవొమ్మంగి తరపున సహాయ సహకారాలు అందిస్తామని వ్యవస్థాపకులు చోడి బాబు సుధాకర్ జాషువాలు తెలిపారు.

## స్కూల్ విజిట్ చేసిన ఎంపీడీవో

దేవీపట్నం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం చిన్న రమణయ్యపేట పంచాయతీ కమలంపాలెం గ్రామంలో కోయ ఎయిడెడ్ ఎలిమెంట్ స్కూల్ విజిట్‌లో భాగంగా భోజనం ఎలా ఉందని పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. బాగుంది అని పిల్లలు అన్నారు. స్కూల్ టీచర్ పిల్లల చదువుపై ఆరా తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.రత్నకుమారి స్థానిక సర్పంచ్ మడకం దుర్గ వైస్ సర్పంచ్ బుద్దిగ శ్రీనివాస్ సెక్రెటరీ సౌజన్య రమణి తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటనకు స్థల పరిశీలన

అనంతగిరి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనకు ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ అధికారులను ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్‌తో కలిసి పినకోట పంచాయతీ గుమ్మంతి, బల్లగరువు గ్రామాల్లో పర్యటించారు. బహిరంగ సభ నిర్వహణ కు బల్లగరువు సమీపంలో అనువైన స్థలాన్ని పరిశీలించారు. పి.ఓ మాట్లాడుతూ సభ వేదికను బల్లగరువు గ్రామం వద్ద ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు వాహనాల పార్కింగ్‌కు తగిన స్థలాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ కె.వేణుగోపాల్, పంచాయతీరాజ్ ఈఈ టి.కొండయ్య పడాల్, పాడేరు డి.ఎస్.పి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మాణాలు వేగవంతం..

పాడేరు, డిసెంబర్19,ప్రభాతవార్త



మారు మూల గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మాణాలు నిర్దిష్టమైన గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటిడి ఏ పిఓలు, పంచాయతీరాజ్, పిఐయు, రహదారులు భవనాలు శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షా కాలానికి ముందుగానే రోడ్లు, వంతెనల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలకు మంజూరు చేసిన రోడ్లను వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాడేరు డివిజన్ పరిధిలో రహదారులు, వంతెన నిర్మాణాలకు 29పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 10 పనులకు అటవీశాఖ అభ్యంతరాలు ఉన్నాయని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా అటవీశాఖ ఉన్నతాధికారులకు లేఖ రాసి అనుమతులు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో చింతూరు ఐటిడిఏ పి.ఓ అపూర్వ భరత్, రంపచోడవరం పి.ఓ కె.సింహాచలం, పంచాయితీరాజ్ పెదబయలు డి.ఇ.రవికుమార్, అరకు డి.ఇ. రవికుమార్, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం.హేమలత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో, వసతి గృహాల్లో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం

పాడేరు,డిసెంబర్19, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (అర్‌బిఎస్‌కె)లో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థిని ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో నిర్వహిస్తున్నా మనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో గల 64 ఆరోగ్య కేంద్రాల పరిధి 3214 అంగన్వాడీలలో 1,01,633 పిల్లలు ఉన్నారని, 3124 ఎంపీపీ, ఎంపీయూపీ, జిల్లా పరిషత్, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్, హాస్టల్స్ ఉన్న 1,99,993 మంది పిల్లలు ఉన్నారని అయన తెలిపారు. 64 ఆరోగ్య కేంద్రాల పాతిధిలో ఉన్న ఏ.ఎన్.ఎంలు, ఎం.ఎల్.హెచ్.పిలు కలిసి ప్రతి గురువారం మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటల వరకు స్కూల్ విద్యార్థులకు వారి స్కూల్‌ల వద్ద, ప్రతి శనివారం ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు అంగన్వాడిల వద్ద, మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటల వరకు స్కూల్స్‌లో ప్రాథమికంగా స్క్రీనింగ్ చేస్తారని పిల్లల్లో ఎవరైనా అనారోగ్యంతో ఉన్నవారిని పీహెచ్సీకి రిఫర్ చేస్తారని. వారిని పిహెచ్సిలో ఉన్న వైద్యులు చెకప్ చేసి అవసరమైన టెస్టులు చేసి వారికి తగిన శస్త్ర చికిత్సలు అందిస్తారని డీఎం అండ్ హెచ్ఓ భాషా తెలిపారు. ఇప్పటివరకు 1532 అంగన్వాడీలలో 34,501 పిల్లలను స్క్రీనింగ్ చేయడం జరిగిందని 3124 స్కూల్స్‌లో 93,264 పిల్లలను స్క్రీనింగ్ చేయడం జరిగిందని అంగన్వాడీలలో మిగిలిన 67,132 పిల్లలను, 1,06,729 పిల్లలను మార్చి 31వ తేదీలోగా స్క్రీనింగ్ చేయడం జరుగుతుందని జమాల్ భాష స్పష్టం చేశారు.

## మొబైల్ టవర్ల నిర్మాణాలు వేగవంతం చేయండి..

పాడేరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త



సెల్ టవర్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి ఐటిడిఏ పి.ఓలు, సబ్ కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, జియో, ఎయిర్ టెల్, బి.ఎస్.ఎన్.ఎల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సెల్ టవర్లు నిర్మాణానికి సమగ్రమైన సర్వే చేసి జిల్లా స్థాయి కమిటీలో చర్చించి అనుమతులు జారీ చేస్తామన్నారు. జి.మాడుగుల, పెదబయలు, అనంతగిరి, ముంచంగిపుట్టు మండలాల్లో సమస్యలను పరిష్కరించి సెల్‌టవర్లు నిర్మించాలని సూచించారు. కొయ్యూరు మండలం వెలగలపాలెం గ్రామంలో జియో టవర్ నిర్మాణానికి సంబంధి భూ యజమానులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని చెప్పారు. 139 ఎయిర్ టెల్ టవర్లకు 136 టవర్లు రేడియేషన్ అందిస్తున్నాయన్నారు. మిగిలినవి త్వరగా పనులు ప్రారంభించాలని సూచించారు. బి.ఎస్.ఎన్.ఎల్ 395 టవర్లలో 302 టవర్లు పూర్తి చేసారని మిగిలినవి త్వరగా పూర్తి చేయాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో 364 టవర్లకు 207 టవర్లకు రేడియేషన్ అందిస్తున్నాయని మిగిలిన 157 టవర్లు మార్చి నెలాఖరునాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సైట్లు ఎట్టి పరిస్థితిలో రద్దు చేయడానికి అవకాశం లేదన్నారు. నిర్దేశించిన ప్రతి సైటులోను సెల్ టవర్లను పూర్తి చేయాలని అన్నారు. సెల్ టవర్లకు కేటాయించిన భూములను సర్వే పూర్తి చేయడానికి బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు. జియో 71, బిఎస్ఎన్ఎల్ 130 టవర్లకు కేటాయించిన భూములు సర్వే వేగంగా పూర్తి చేయాలని పేర్కొ న్నారు. పర్చువల్లా చింతూరు పిఓ అపూర్వ భరత్, జియో, ఎయిర్టెల్, బి.ఎస్.ఎన్.ఎల్. అధికారులు పాల్గొన్నారు.

## చింతపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ..

చింతపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో గంజాయి సాగు రవాణా కట్టడికి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక డిఎస్పి షేక్ షహబాజ్ అహ్మద్ అన్నారు. గురు వారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. క్రైమ్ రికార్డులు కేసులు తాజా పరిస్థితిని పరిశీలిం చారు. ఈ సందర్భంగా పోలీసులతో డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి వ్యాపారులు ఒడిస్సాలో గంజాయి కొనుగోలు చేసుకుని గిరిజన ప్రాంతం మీదుగా మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారు గంజాయి రవాణాన్ని పూర్తిస్థాయిలో అరికట్టాలన్నారు. పోలీసులు గంజాయి రవాణాపై సమాచార వ్యవస్థను మెరుగుపరచుకోవాలన్నారు. గంజాయి సాగు రవాణాపై ప్రత్యేక మిగతా పెట్టాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌కి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ అధికారులు గిరిజన గ్రామాలను సందర్శించి ఆదివాసీలతో మమేకం కావాలన్నారు. గంజాయి సాగు రవాణా వల్లే కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. చింతపల్లి, లంబసింగి ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మండల కేంద్రాలు వారపు సంతల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. శని ఆదివారాలలో లంబసింగిలో గస్తీ పెంచాలన్నారు సర్వీస్ వాహనాలు పరిమితికి మించి ప్రయాణించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సర్వీస్ వాహనాలు ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ , ఇన్సూరెన్స్, ఆర్ సి లేకుండా వాహనాలను నడపరాదన్నారు. సర్కిల్ పరిధిలో శాంతిభద్రలు పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్ బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గిరిజన రైతులు రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలి..

వి.ఆర్.పురం, డిశంబర్19, ప్రభాతవార్త




గిరిజన రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసు కోవాలని తహసీల్దార్ సరస్వతి సూచించారు. గురువారం మండలంలోని రామవరం గ్రామంలో సర్పంచ్ కారం బుచ్చమ్మ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. తహ సీల్దార్ సరస్వతి గిరిజన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశాలను ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి కారం. లక్ష్మి మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయ భూములకు సంభందించిన సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. రైతులు సాగుచేసు కుంటున్న భూములకు పట్టాలు లేని వారు, వారసత్వపు భూ మార్పిడి చేసుకోవాల్సినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదే విధంగా తాము సాగుచేసుకుంటున్న భూములకు సంబంధించి, ఎలాంటి సమస్యలున్న రెవెన్యూ సదస్సుల్లో అధికారుల దృష్టికి తీసుకొనిరావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆర్.ఐ.మడకం, రామకృష్ణ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం..

ఎలమంచిలి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

పట్టణంలోని పాత వీధిలోని ఇనుప విద్యుత్ స్తంభం తుప్పు పట్టి ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితిలో ఉంది. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తుప్పు పట్టిన ఇనుము విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్త విద్యుత్ స్తంభాన్ని అమర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## మెగా జాబ్ మేళా గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

నక్కపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గంలోని ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఈనెల 28న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గోడ పత్రికను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అన గాని సత్య ప్రసాద్ ఆవిష్కరించారు. నక్కపల్లి మం డలం సారిపల్లపాలెం వద్ద ఉన్న హోం మంత్రి వంగలపూడి అనిత ఇంటికి వచ్చిన ఆయన ముందుగా పార్టీ నాయకులను కలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ గోడ పత్రికను ఆవిష్కరించి జాబ్ మేళా వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగానే సత్య ప్రసాద్ మాట్లాడుతూ నక్కపల్లి మండలానికి మంచి భవిష్యత్తు ఉందని, రానున్న కాలంలో పారిశ్రా మికంగా అభివృద్ధి చెందబోతుందని, అందుకోసం హోం మంత్రి అనితమ్మ కష్టపడుతున్నారని చెప్పారు. నక్కపల్లి మండలం అభివృద్ధి విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌లతోపాటు కూటమి ప్రభుత్వం, ఎంపీ సీఎం రమేష్‌లు కష్టపడి పని చేస్తున్నారని చెప్పారు. హోమ్ మంత్రి వంగలపూడి అనితమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సుమారు 50కి పైగా కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాకు వస్తున్నాయని, పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్టు తెలియజేసారు. ఈ మెగా జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రత్యేక క్యూఆర్ కోడ్ కూడా స్కిల్ డెవలప్మెంట్ వారు అందుబాటులో ఉంచారని చెప్పారు. పాయకరావుపేట నియోజక వర్గంలో ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసే ఈ జాబు మేళాకు పెద్ద ఎత్తున నిరుద్యోగులు ఉపయోగించు కోవాలని కోరారు. ప్రధానంగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి పార్టీ నాయకులు విలియం కేరి దార్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఆత్మగౌరవం కోసం నూర్ బాషా, దూదేకుల జనగర్జన

అనకాపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



అణచివేత, వెనుకబాటు తనం, జాతి కుల వివక్ష, ఆత్మగౌరవం కోసం నూర్ బాషా, దూదేకుల జనగర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్తరాంధ్ర కన్వీనర్ షేక్ ఇస్మాయిల్ తెలిపారు. గురువారం లక్ష్మీనారాయణ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం జనాభాలో సగభాగం మేం ఉన్నప్పటికీ అణచివేతకు గురి అవుతున్నామన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో దశాబ్దాల కాలంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. చాలాకాలంగా మా సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, ఇంకా పోరాటాల ద్వారా నే సాధిం చుకోవాల్సి ఉందని అన్నారు. మహా గర్జనలో ప్రత్యేక అజెండా రూపొందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెడతామని అన్నారు. ఏలూరు జిల్లా సంఘ అధ్యక్షుడు షేక్ ఇబ్రహీం మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఎటువంటి గుర్తింపు లేకుండా అవమానాలు భరిస్తూ బ్రతుకుతున్న నూర్ బాషా దూదెకులు సత్తా చాటే సమయం ఆసన్నమైందని, ఉత్తరాంధ్ర నుంచే ఉద్యమం ప్రారంభం కావడం అభినందనీ యమన్నారు. జన గర్జన కార్యక్రమంకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రి ఫరూక్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హాజరు కానున్నారని తెలిపారు. సంఘ ముఖ్య సలహాదారులు దావూద్ ఆలీ మాట్లాడుతూ ఈనెల 20, 21 తేదీల్లో పెందుర్తిలో జరుగనున్న జనగర్జన కార్యక్రమంకు సుమారు పదివేల మంది హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమం కు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.జిల్లా కమిటీ అధ్యక్షులు కొండా సాహెబ్, జిల్లా గౌరవ అధ్యక్షులు మటన్ బాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అన్సర్, సహ కార్యదర్శి ఆర్టీసీ సుభాన్, షేక్ సంషుద్దీన్ పాల్గొన్నారు.

## రెల్లి కులస్థులకు తగిన ప్రాధాన్యత కల్పించేటట్టు కృషి చేయాలి

నక్కపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు గుర్తుంపు ఉన్నట్టే రెల్లి కులస్థులు కూడా అన్ని రంగాలలో న్యాయం జరగాలని అనకాపల్లి జిల్లా రెల్లి కుల ఉపాధ్యక్షులు బంగారి రాజు ఆ సంఘం నాయకులు బంగారి అప్పారావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భం గా నక్కపల్లిలో గురువారం మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా రెల్లి కులస్తులు బతుకు మాత్రం అంతంత మాత్రమే అని ఇప్పుడు వరకు ఏనాడూ నాయకులు మా జాతిని పట్టించు కోలేదని, ఎన్నో అవమానాలు ఎదుర్కొని జీవితం గడుపుతున్నాని అన్నారు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గత ఎన్నికలు ప్రచారంలో నోటి వెంట రెల్లి కులస్థులు కు అండగా వుంటానని అన్నారు. ఆరోజు నుండి రెల్లి జాతికి మంచి రోజులు వచ్చాయని మార్పు మొదలు అవ్వడమే కాకుండా సమాజంలో కాస్త గౌరవం గుర్తుంపు వస్తున్నాయని అన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా తగిన ప్రాధాన్యత లేక రెల్లి జాతి ఎదుగుదల తగ్గుతుందని వాపోయారు. ఎస్.సి వర్గీకరణలో అయినా న్యాయం జరుగుతుందని ఆశిస్తూ న్నామన్నారు. దీనికి కూటమి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మా జాతి అభివృద్ధి కొరకు ఆదుకోవాలని కోరారు. అలాగే ఎస్.సి కార్పొరేషన్ నిధులు కూడా మావరకు సరిగ్గా అందడం లేదని ఎంతో మంది చదువుకుని పిల్లలు ఉపాధి లేక వున్నారని ఇకనైనా రాష్ట్ర హోం మంత్రి అనితమ్మ నాయకత్వంలో రెల్లి జాతికి న్యాయం జరుగుతుంది అని ఆశిస్తున్నామని అన్నారు. పట్టణంలో అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు జరిగినట్టే రెల్లి కాలనీలో కూడా అభివృద్ధి నోచుకోవడం లేదని ఇకనైనా తమకు రావాల్సిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొరకు నిధులు విషయంలో తగిన న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కోరారు. మండపాటి నాగేశ్వరావు, కె.నూకరాజు బి.అంజి. కె.రమణమ్మ, బి.సంధ్యా రాణి, కె.లక్ష్మి, బి.పార్వతి. బి.సత్తిబాబు. బి. వెంకాయమ్మ, కె.రమణ పాల్గొన్నారు.

## గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి..

నక్కపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త



పాల్తేరు గ్రామానికి ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. దేవవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఆ ట్రస్ట్ సభ్యులు పాల్తేరు గ్రామంలో విద్యా ర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. తోట నగేష్ మాట్లాడుతూ దాతల సహకారాన్ని అభినందించారు. హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు సేవలను కొనియాడారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు, సహకారంతో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన మెటీరియల్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ న్యాయవాది రాంబాబు గత కొన్నేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. తండ్రి దేవవరపు లోవరాజు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రగడ వీరబాబు, దేవవరపు వెంకటరమణ, ఎంపీటీసీ చిట్టిబాబు, దేవవరపు శివాజీ, దేవవరపు రాము, దేవవరపు సత్యనారాయణ, దేవవరపు శ్రీనివాసరావు, గణపాల గంగేశ్వరరావు, గోసల సత్తిబాబు,కట్టా శ్రీనుమాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యలు పరిష్కారానికే గ్రామసభలు..

మాకవరపాలెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



రైతులకు సంబంధించిన భూసమస్యలు పరిష్కారానికి గ్రామ రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని మాజీ ఎంపీటీసీ సుర్ల గౌరీ శంకర్రావు అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని కొండల అగ్రహారం లో రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో రైతుల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. సభలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు గౌరీ శంకర్రావు రైతులకు ఉద్దేశించి మాట్లాడారు. కొండల అగ్రహారం రెవెన్యూ పరిధిలో రీ -సర్వే ప్రక్రియ ముగిసింది అన్నారు. అయినప్పటికీ విస్తీర్ణంలో తేడాలు, ఒకరు భూములు ఒకరికి నమోదైనట్లు గుర్తించి నట్లు తెలిపారు. ఎప్పటికైనా రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి రైతులకు వ్యక్తిగత రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు. డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ మాట్లాడుతూ రీ-సర్వే జరిగినప్పటికీ చిన్నచిన్న లోపాలు ఉన్నట్లు రైతుల నుంచి దరఖాస్తుల వస్తున్నట్లు తెలిపారు. రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను గ్రామ రెవెన్యూ అధికారులతో చర్చించి రైతులకు పూర్తిస్థాయిలో రికార్డులు సరిచేయడం జరుగుతుందని డిటి తెలిపారు.గ్రామ పెద్దలు సుర్ల జెన్నియ్య నాయుడు రీ-సర్వే డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి ఆర్ఐ జెట్టి, గ్రామరెవెన్యూ అధికారి నాగమణి వీఆర్వోలు సూర్యనారాయణ, సాంబశివరావు, సూర్యకుమారి, రమణ, చిరంజీవి, ప్రసాద్, రమణ రైతులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు



ఎలమంచిలి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. టిఆర్ ఎర్త్ ఇం డియా ప్రైవేట్ లిమిటెడ్ సిఎస్ఆర్ నిధులతో నూతన భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందర విజయకుమార్ అనంతరం మాట్లా డుతూ గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధి లేని ఆంధ్ర రాష్ట్రాన్ని చూసామన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా చేసి చూపిస్తామని అన్నారు. ఈ నూతన భవనంలో అన్ని వసతులతో కూడిన వైద్యం ప్రజలకు అందించడానికి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి జరుగుతుందని పరుగు రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధిలో పోటీ పడతామని అన్నారు. రానున్న రోజుల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రభుత్వ వైద్య సిబ్బంది వైద్యాధికారులు పాల్గొన్నారు.

## సంకల్పంతో మాదకద్రవ్యాల మత్తుకు చెక్..




అనకాపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

సంకల్పం కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాల మత్తుకు చెక్ పెట్టాలని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, మాదక ద్రవ్యాల మత్తును "సంకల్పం" కార్య క్రమం ద్వారా తరిమేద్దామని అన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, మహిళల భద్రతా, సైబర్ నేరాలు తదితర వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. సైబర్ నేరాలు పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. 2022, 2023, 2024 మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేసులను, వాటి ప్రస్తుత దర్యాప్తు స్థాయిని అడిగి తెలుసు కున్నారు. అదే విధంగా క్రైమ్ రికార్డులను, కేసు నమోదు మొదలు, కోర్టు డిస్పోజల్ వరకు గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలో రేంజ్ డీఐజీగతో పాటు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, అనకాపల్లి పట్టణ ఇన్స్పెక్టర్ టివి విజయ్ కుమార్, ఎస్సైలు వి.సత్యనారాయణ, డి.ఈశ్వరరావు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 450 కేజీల గంజాయి స్వాధీనం

గొలుగొండ, డిసెంబర్ 19, ప్రభాతవార్త



మహారాష్ట్రకు చెందిన వాహనంలో ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల నుండి అనకాపల్లి జిల్లా మీదుగా విశాఖపట్నం వైపు తరలిస్తున్న గంజాయి వాహనాన్ని పోలీసులు పట్టు కున్నారు. జిల్లా యంత్రాంగం ఇచ్చిన టాస్క్‌ను కృష్ణదేవి పేట, గొలుగొండ పోలీసులు చాకచక్యంగా సేదించారు. 450 కేజీల గంజాయిని వాహనం పైన తార్పా లిన్ అడుగు భాగంలో ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసి తరలిస్తుండగా పోలీసుకు పట్టుబడ్డారు. గొలుగొండ మండలం చెన్నయ్యపాలెం సమీపంలో పట్టుబడిన గంజాయి కేసు వివరాలను నర్సీపట్నం డి.ఎస్.పి మోహన్ సిఐ రేవంతంతో కలిసి గొలుగొండ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఒరిస్సా మల్కాజ్ గిరి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు రాజేష్ శర్మ, కిలో మహదేవ్ లైలాండ్ వాన్‌లో గంజాయి తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. వీరు వద్ద నుండి 450 కేజీల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో మరింత లోతైన విచారణ జరుగుతుందని మిగిలిన ముద్దాయిలను కూడా పట్టుకుంటామని వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఇచ్చిన సిబ్బంది ఎంత వ్యూహాత్మకంగా వ్యవహరించి సేదించారన్నారు. ఈనెల రెండవ తేదీన మొదలైన వీరి ప్రయాణం రాష్ట్రాలు దాటి రవాణాలు చేసుకుంటూ చివరకు మల్కాజ్ గిరి చేరుకున్నారన్నారు. అక్కడ 450 కేజీల గంజాయిని కిలో 5000 చొప్పున 22 లక్షలు 50 వేలకు బేరం చేసుకున్నారన్నారు. వ్యాన్ గూడు ఆర్పాలిన్ కింద ఐరన్ మెస్ ఏర్పాటు చేసి అనుమానం రాకుండా ఖాళీవ్యానుగా చిత్రీకరించార న్నారు. జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాలను కృష్ణదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు, గొలుగొండ ఎస్ఐ రామారావు సిబ్బందితో సమన్వయం చేసుకొని సేదించారన్నారు. పట్టుబడిన ఇద్దరుపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు 1912 టోల్ ఫ్రీ సేవలు

కసింకోట, డిసెంబర్ 19, ప్రభాతవార్త



ఏపీ ఈపీడీసీఎల్ కసింకోట డివిజన్ పరిధిలోని వినియోగ దారులు 1912 సేవలు వినియో గించు కోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమ్మెంగి రామ కృష్ణ తెలిపారు. కసింకోటలోని ఆర్ఇసిఎస్ ప్రధాన కార్యాల యంలో గురువారం విద్యుత్ ఎందన వారోత్సవాల్లో భాగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని తద్వారా విద్యుత్ వినియోగదారులు సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. ప్రధానమంత్రి సూర్య యువజన పథకాన్ని వినియోగదారులు సోలార్ రుక్టాప్ ఏర్పాటు కోసం, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందిస్తే సిబ్బంది పరిష్కరిస్తారని చెప్పారు. ఆన్లైన్ ద్వారా కరెంట్ మీటర్లకు దరఖాస్తు చేసుకుంటే ఏడు రోజుల్లో సర్వీసు వేస్తామని తెలి పారు. డివిజన్ పరిధిలో బయ్యవరం, గుల్లిపల్లి, గ్రామాలను మోడల్ గ్రామాలుగా తీసుకున్నామని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యకర్ యోజన ద్వారా ఏర్పాటుచేసిన సోలార్ గ్రూప్ టాప్‌ల వలన విద్యుత్తు పొదుపు చేసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఏఏఓ మధు, ఏఈ శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంపెనీ సెక్రటరీ అవగాహన సదస్సు

చోడవరం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో కామర్స్ విద్యార్థులకు కంపెనీ సెక్రటరీస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. విశాఖపట్నం చాంబర్ ఆఫ్ సెక్రెటరీ చైర్మన్ మనోజ్, కళాశాల ప్రిన్సి పాల్ డా.పి.కిరణ్ కుమార్, హెచ్ఓడి వి.అప్పలనాయుడు పాల్గొన్నారు. సందర్భంగా చైర్మన్ మనోజ్ మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు అనేక రకమైన సదుపాయాలతోపాటు, ఉద్యోగ అవకాశాలు కంపెనీ సెక్రటరీస్ కోర్సులపై అవగాహన కలిగించారు. కంపెనీ సెక్రటరీ కోర్సుల లో ఒకటి, రెండు, మూడు దశలలో ఉండే ఉద్యోగ అవకాశాల్ని విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కామర్స్ కోర్సు చదివిన విద్యార్థులకు పట్టణాల్లో విపరీత మైన డిమాండ్ ఉన్నదని, ఎలాంటి అదనపు కోర్సులు నేర్చుకోవడం వల్ల త్వరగా ఉద్యోగాలు కొందరుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. కామర్స్ హెచ్ఓడి వి.అప్పలనాయుడు మన కళాశాలలో కామర్స్ విద్యార్థులకు అనేక రకాల అవకాశాలు కలిగాయని మిగతా విద్యార్థులు కూడా వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని తెలియజేశారు. మెంబర్స్ గణేష్, వినోద్ మరింత అవగాహన కలిగించారు. కామర్స్ డిపార్ట్మెంట్ లెక్చరర్ బి.పిచ్చమ్మ, గెస్ట్ లెక్చరర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.







## ప్రతి కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుంది..



ఎలమంచిలి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్ పాల్గొన్నారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం కోసమే తెలుగుదేశం పార్టీ నిరంతరం పనిచేస్తుందని, కష్టపడిన ఏ కార్యకర్తను తెలుగుదేశం పార్టీ మర్చిపోదని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు త్వరలోనే న్యాయం జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మరొక పది రోజులు సమయం మాత్రమే ఉందని, ఈ పది రోజులు తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదుపై ప్రతి కార్యకర్త కలిసి పనిచేయాలని,అధినేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, త్వరలోనే మరిన్ని నామినేటడ్ పదవుల భర్తీ ఉంటుందని, కో ఆపరేటివ్ సొసైటీల చైర్మన్‌లుగా తెలుగుదేశం పార్టీ నాయకులను గుర్తించమని పార్టీ అధిష్టానం తెలియజేసింది అని అన్నారు. మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ క్రమశిక్షణ గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు అండదండగా నాయకులు ఉంటారని, ఎవరు అధర్య పడకుండా అందరూ కలిసిమెలిసి పనిచేయాలని, కూటమి ప్రభుత్వంలో క్రియాశీలక పాత్ర పోషించాలని, సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని అన్నారు.రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కాండ్రకోట చిరంజీవి, జిల్లా కార్యదర్శి పీల తులసీరామ్, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, జనపరెడ్డి నరసింగ రావు, వసంతవాడ దిన్ బాబు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసలి నాయుడు, రాష్ట్ర అంగన్వాడి సెల్ ఉపాధ్యక్షురాలు రాజాన నారాయణమ్మ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్టారు సాంబ, మండల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్‌లో గురుకుల విద్యార్థికి సిల్వర్ మెడల్

గొలుగొండ డిసెంబర్ 19, ప్రభాతవార్త



గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి చిటికెల కుమారస్వామి పవర్ లిఫ్టింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు తెలిపారు. ఈ సంద ర్భంగా కళాశాలలో విద్యార్థిని అభి నందిస్తూ వివరాలు తెలియ జేశారు. హైదరాబాదులో నిర్వహించిన సౌత్ జోన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కళా శాల నుండి విద్యార్థి పాల్గొన్నాడని అన్నారు. ఈ నెల 8 నుంచి 11 వరకు జరిగిన పవర్ 53 కేజీల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ పోటీల్లో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. ఈ పోటీల్లో కుమారస్వామి తన ప్రతిభను చాటాడని కొనియాడారు. జాతీయస్థాయిలో రాణించే విధంగా విద్యార్థిని ప్రోత్సహిస్తామని ప్రిన్సిపల్ అన్నారు. పిడి శివాజీ, పీఈటి ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ వెంకట్రావు తోపాటు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ కూలి మృతి

మాకవరపాలెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త



నర్సీపట్నం–తాళ్లపాలెం ప్రధాన రహదారిలో ఆటో లారీ ఢీకొన్న సంఘటనలో మహిళ కూలి మృతి చెందింది. ఈ మేరకు మండ లంలోని సెట్టిపాలెం సమీప ప్రధాన రహ దారిలో మహిళా కూలీలు తీసుకొస్తున్న ఆటో లారీ ఢీకొట్టడంతో మహిళా అక్కడికి అక్కడే మృతి చెందినట్లు స్థానికులు చెబు తున్నారు. భీమ బోయినపాలెం శివారు చిం తల గ్రామానికి చెందిన రెడ్డి సత్యవతి (45)గా గుర్తించారు. చింతలూరు చెందిన కొంతమంది మహిళలు కసింకోట మండలం ఆనందపురం సమీప బీర్లు ఫ్యాక్టరీలో రోజు కూలి పని చేస్తుంటారు. గురువారం యధావిధిగా పనులు ముగించుకున్న కూలీలు ఆటో తిరుగు ప్రయాణంలో వస్తుండగా ఈ సంఘటన జరిగింది. కాగా చింతలూరు గ్రామం నుంచి ప్రతిరోజు కొంతమంది మహిళలు ఆటో పై బయలుదేరి బీర్లు ఫ్యాక్టరీకి వెళ్లి వస్తుంటారు. గురువారం పనులు ముగించుకొని మరో 15 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటున్న సమయంలో దుర్ఘటన జరిగింది. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన చచ్చిపోతున్నా చూసి తోటి మహిళా కూలీలు నడిపించారు. విషయం తెలుసుకున్న భీంబోయినపాలెం చింతలూరు గ్రామస్తుల్లో విషాద సాయిలు అలుముకున్నాయి. మృతురాలు సత్యవతికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాద వివరాలు సేకరిస్తున్నారు.

## స్పీకర్ అయ్యన్నను కలిసిన అన్నవరం దేవస్థానం ఈవో సుబ్బారావు



నర్సీపట్నం, డిసెంబర్ 19,ప్రభాతవార్త

అన్నవరం దేవస్థానం ఈఓ వి.సుబ్బారావు గురువారం స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సమావేశంలో బలిఘట్టం సత్యనారాయణస్వామి ఆలయం అన్నవరం దేవస్థానానికి ధత్తత ఇవ్వబడిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ అభివృద్ధి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయంలో పనిచేస్తున్న అర్చకులు, మంగలి, చాకలి, స్వీపర్, వాచ్మెన్ వంటి సిబ్బంది జీతభత్యాలు అన్నవరం దేవస్థానం చెల్లించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆపై ఈఓ సుబ్బారావు బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిసి చంద్రశేఖర్, పిఆర్ఓ కొండలరావు, సూపరింటెండెంట్ రమణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి, బలిఘట్టం సత్యనారాయణ స్వామి ఆలయ ఈవో దివ్య తేజ, ఆలయ అర్చకులు భద్రాచల రామం పాల్గొన్నారు.

# సంగమయ్య కొండ, కూర్మన్న చెరువు కబ్జా..?

### చోద్యం చూస్తోన్న రెవెన్యూ అధికారులు

ఆముదాలవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త



బంజరైన, ఇనామైన, ప్రభుత్వ భూమైన,పట్టా భూమి అయినా చివరకు చెరువు గర్భమైన కబ్జాకు కాదేది అనర్హం అన్నట్లు ఆక్రమణదారుల తీరు ఉంది. ప్రభుత్వ భూములకు, చెరువులకు రక్షణ లేకుండా పోయింది. ఆముదాలవలస మండలం గాజుల కొల్లివలస పరిధి సుప్రసిద్ధ శైవక్షేత్రం సంగమేశ్వని కొండ వద్ద ఉన్న చిన్న కూర్మన్న చెరువు ఆక్రమణకు గురవుతుంది. ఈ ప్రాంతంలో చెరువులను మింగేసే ఘనులు పక్కా ప్లాన్‌తో ముందుకు సాగుతున్నారు. ముందుగా చెరువును గుర్తించి అభివృద్ధి పేరిట గట్లు శుభ్రం చేస్తామని అధికారుల వద్ద వల వేస్తారు. వారు కూడా రాజకీయ ఒత్తిడులు లేకపోతే వారికి అందవ ల్సిన తీసుకుని మిన్నుకుంటారు. అనంతరం రాజకీయ నాయకులు వద్ద ఆ ప్రాంత అభివృద్ధికి సూత్రప్రాయ మైన సూచనలు చేస్తారు. ఈ ఫోటోలను సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసి వారు ఆక్రమించవల్సిన ప్రాంతానికి చేరుకుని దర్జాగా కబ్జాలకు పాల్పడుతుంటారు. ఆ తరహాలోనే సంగమయ్య కొండ వద్ద ఉన్న చిన్న కూర్మన్న చెరువు ఆక్రమణలకు శ్రీకారం చుట్టారు. సర్వే నెంబర్ 243లో 18 విస్తీర్ణం ఎకరా 90 సెంట్లు. ఖాతా నెంబర్ 20000506 చెరువు గర్భాన్ని చదును చేసే ప్రక్రియను ప్రారంభించారు.

**చదును చేసి చుట్టేస్తున్నారు..:**

అభివృద్ధి పేరిట తమ సొంత ఖర్చులతో చదును చేసి సేవా భావాన్ని ప్రదర్శిస్తారు. లోలోపల ఉన్న మాస్టర్ ప్లాన్‌తో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పేరిట సొంతం చేసుకునేందుకు పావులు కదుపుతారు. ఇప్పటికే ఆ ప్రాంతంలోని సగం భూములను ఆధ్యాత్మికత ముసుగులో కబ్జా చేశారు. చెరువును చదును చేసి ఆ ప్రాంతంలో వాణిజ్య సముదాయాలు, సంగమేశ్వరం తిరునాళ్ల సమయంలో వివిధ ఆటల మంటపాలను వేసి వారి వద్ద నుంచి అధిక మొత్తంలో వసూలు చేసేందుకు వ్యూహాన్ని రచించారు. ఈ భూముల ఆక్రమణలో సూత్రధారులపై ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

**కొండ నీరంతా చెరువులోకే...**

వర్షాలు కురిస్తే ఆ కొండ ప్రాంతంలో నీరు మొత్తం ఈ చెరువులోకి వస్తోంది. దీని ద్వారా దిగువన ఉన్న పంట పొలాల్లోకి అక్కడ నుంచి గడ్డకి వరదనీరు పోతుంది. అటువంటి చెరువును అభివృద్ధి పేరుతో ఆక్రమించడంతో ఆ ప్రాంతంలోని కొండ నీరు ఎటు పోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ భూమి కావడంతో ఆక్రమణదారులు దర్జాగా కబ్జా చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టేందుకు ఉపక్రమించే సాహసం చేయలేకపోతున్నారు. రాజకీయ ఒత్తిళ్లు ఉంటాయని అభిప్రాయంతో ఫిర్యాదులు వస్తే చర్యలు చేపడతామని వెనకకు తగ్గుతున్నట్లు తెలుస్తోంది. ఎప్పటికైనా జిల్లా రెవెన్యూ అధికారులు స్పందించి ఈ ఆక్రమణలు ఆపాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# సంచార గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నరసన్నపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త



స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన సంచార గ్రంథాలయాన్ని మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు ప్రారంభోత్సవం చేశారు. విశాలాంధ్ర యాజమాన్యం నిర్వహిస్తున్న సంచార గ్రంథాలయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విశాలాంధ్ర యాజమాన్యం లాభ, నష్టాలు బ్యారేజ్ వేసుకోకుండా సంచార గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా నేటి యువత సెల్‌ఫోన్ విడిచిపెట్టి, మన దేశ చరిత్రను తెలియజేసే పుస్తకాలను కొనుగోలు చేసి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు, రావాడ గణపతిరావు, నాయకులు, సంచార వాహనం మేనేజర్ మహమ్మద్ నషీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సకాలంలో సిలబస్ పూర్తి చేయాలి

సీతంపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త



విద్యార్థులకు సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని ఐటీడీఏ ఏపీఓ జి.చిన్నబాబు స్పష్టం చేశారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓంద్రుజోల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఆర్ఓ ప్లాంట్ పనితీరును తెలుసుకున్నారు. మల్టీ పర్పస్ సెంటర్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గౌరీపేటగూడ, బంజరుగూడ గ్రామాల్లో చేపడుతున్న మల్టీపర్పస్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.

# అభివృద్ధి లక్ష్యాల సాధనలో ముందుండాలి : ఎంపీడీఓ ఫణీంద్రకుమార్

కోటబొమ్మాళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త




పంచాయతీలలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో గ్రామస్థాయి నుంచి ముందువరుసలో ఉండి, తద్వారా జిల్లాను రాష్ట్రంలో ఉత్తమ స్థాయిలో నిలబెట్టాలని ఎంపీడీఓ కుప్పిలి ఫణీంద్రకుమార్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్, వెలుగు కార్యాలయాల్లో మండల స్థాయి అధికారులకు, సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, ఆకలి బాధలను నివారించి ఆహార భద్రతను కల్పించడం, నాణ్యమైన విద్య, వైద్యం, త్రాగునీరు, లింగ అసమానత్వం రూపుమాపడం వంటి లక్ష్యాలు ఏర్పాటు చేసుకున్నామని లక్ష్యాలు, కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా మనం సాధించగలుగుతామని, ప్రస్తుత కార్యక్రమం లో ఈ లక్ష్య సాధన కోసం క్షేత్రస్థాయికి తీసుకు వెళ్లి మరింత సమర్థవంతంగా ప్రభుత్వ విధానాలు అమలు పర్చి లక్ష్యసాధనలో ప్రపంచంలో మన దేశాన్ని, దేశంలో మన రాష్ట్రాన్ని రాష్ట్రస్థాయిలో జిల్లాని, జిల్లాస్థాయిలో మండలాన్ని ఉత్తమ స్థానంలో నిలబెట్టడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలియజేశారు. విస్తరణ అధికారి జె.ఆనందరావు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు రైతులకు వరం

కోటబొమ్మాళి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు రైతులకు వరం లాంటివని టీడీపీ సీనియర్ నాయకులు నాళ్ల ఆదినారాయణ (చిన్ని) అన్నారు. మండలం లోని కురుదు సచివాలయం పరిధిలో పాకివలస గ్రామంలో రెవెన్యూ అధికారులు గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు చెందిన వివిధ రకాలైన భూములు సమస్యలు పరిష్కరించుకోవడానికి వేదిక రెవెన్యూ సదస్సులేనని అన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ సిహెచ్.వి.ఎస్.కె.ప్రసాదరావు, రీసర్వే ఉపతహశీల్దార్ పి.శ్రీనివాస్, మండల సర్వేయర్ పీవీఎస్ఆర్ మూర్తి, ఆర్ఐ డి.పవిత్ర, వీఆర్వోలు, వీఆర్ఏలు, గ్రామ ప్రజాప్రతినిధులు బోర అప్పారావు, చింతల సింహాచలం, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నాయీబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి

రేగిడి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నాయిబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పండూరి రమణమూర్తి ఆధ్వర్యంలో రేగిడి ఆముదాలవలస మండల నాయిబ్రాహ్మణ సంఘ ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంటరీ సాధికారిక కమిటీ కన్వీనర్ దల్లవలస శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఉమ్మడి శ్రీకాళం జిల్లా నాయిబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షులు రమణమూర్తిలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నాయిబ్రాహ్మణ సోదరులు వృత్తి చేయుటకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని, అందుకని ప్రతి గ్రామంలో ప్రభుత్వం వారు వృత్తి చేసుకొనుటకు ఒక షెడ్ ఏర్పాటు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి నాయిబ్రాహ్మణ సోదరునికి పెన్షన్ మంజూరు చేయాలని అలాగే మండల సంఘ కార్యకలాపాల కొరకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అరకు పార్లమెంటరీ సాధికారిక కమిటీ కన్వీనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి యోజన పథకం ద్వారా ప్రతీ నాయిబ్రాహ్మణుడు శిక్షణ తీసుకుని ప్రభుత్వం ఇచ్చిన లోన్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి వీరఘట్టం, సంతకవిటి, రాజాం, పాలకొండ మండలాల సంఘ అధ్యక్షులు గోపాలం, ఈశ్వరరావు, వెంకటరమణ, అలాగే రేగిడి మండల నాయిబ్రాహ్మణ సంఘ సభ్యులు హాజరయ్యారు

# ఆధార్ స్పెషల్ డ్రైవ్ పరిశీలన

కంచిలి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



మండల పరిధిలో గల కంచిలి-2 గ్రామ సచివాలయంలో జరుగుతున్న ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను గురువారం ఎంపీడీఓ వి.తిరుమలరావు సందర్శించి 0-6 సంవత్సరాల పిల్లలు, ప్రజలు మరియు విద్యార్థులకు ఈ ఆధార్ స్పెషల్ డ్రైవ్ ద్వారా సేవలను పొందవచ్చునని తెలియజేశారు. అనంతరం తలతం పర గ్రామ పంచాయతీల్లో మినీ గోకులం షెడ్స్‌లను సీసీ రోడ్లను, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. మరియు తలతంపర, కొక్కిలిపుట్టుగ, మండపల్లి గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు.

# ప్రణాళికబద్ధంగా, సమన్వయంతో పని చేయండి

### ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

కవిటి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ప్రభుత్వాధికారులు ప్రణాళికబద్ధంగా, సమన్వయంతో పని చేసి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. కవిటి ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏం జరిగింది అనేది తనకు అనవసరమని ఇకపై మాత్రం ప్రతి ఒక్క ఉద్యోగి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ వారి సందేహాలు తీర్చాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని దానికి స్థానిక అధికారులు సహకరించి రైతులకు మేలు చేయాలని ఆదేశించారు. అటవీ శాఖ సిబ్బంది పనితీరు మాత్రం సక్రమంగా లేదని, ప్రభుత్వం తీరప్రాంత రమదారులపై ప్రత్యేక దృష్టి సారించి రహదారులు మంజూరు చేస్తే దానికి అటవీ శాఖ సిబ్బంది కొర్రీలు వేయడం సక్రమంగా లేదని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తీరప్రాంత గ్రామాల్లో ఆగి ఉన్న రహదారులు వెంటనే పూర్తయ్యేలా అటవీ శాఖ సిబ్బంది తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఆర్అండ్‌బి అధికారులు ఎవరో ఆదేశాలు ఇచ్చే వరకు వేచి చూడకుండా నియోజకవర్గ వ్యాప్తంగా జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని, ప్రజలకు అవసరమైన పని ఎంత త్వరగా చేస్తే అంత మంచిదని ఎమ్మెల్యే అశోక్ అన్నారు. ముఖ్యంగా రాజకీయాలకు అతీతంగా ఉద్యోగులు పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి కె.అప్పలస్వామి, తహశీల్దార్ మురళీమోహన్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఈఓపిఆర్‌డి శివాజీ పాణిగ్రాహి, మండలంలోని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తులాహ్వానం

రాజాం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాజాం మండల పరిధిలో 6 శాశ్వత రేషన్ దుకాణాలకు డీలర్లు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చీపురుపల్లి ఆర్‌డిఓ ఒక ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తుదారులు ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత పొంది ఉండాలని, అలాగే వయస్సు 18 నుంచి 40 సంవత్సరాల్లోపు కలిగి, స్థానిక నివాసులై ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 18 నుంచి 26 సాయంత్రం 5 గంటల్లోపు అన్ని పనిదినాల్లో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కానీ, ఆర్డీఓ కార్యాలయంలో కానీ దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్క్రూటీని అనంతరం 31న హాల్ టికెట్లు జారీ చేసి జనవరి 5న చీపురుపల్లి జీవిఆర్ జూనియర్ కళాశాల ఉదయం 11 గంటలకు రాత పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

సంతకవిటి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం సంతకవిటి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పరిసరాలను, లాకప్ సెల్స్, ప్రాపర్టీ రూంను పరిశీలించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మహిళా సంరక్షణ పోలీసులు, పోలీసు సిబ్బందితో మమేకమై, వారికి దత్తతగా అప్పగించిన గ్రామాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, భూతగదాలు, గొడవలు, వివిధ రాజకీయ పార్టీల వైరంలు, పాత నేరస్తులు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల పేర్లు, గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగం గురించి సమాచారం సేకరించి ఉన్నతాధికారులకు అందజేయాలన్నారు. పోలీస్ సిబ్బంది సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలని, మాదక ద్రవ్యాల వలనకలిగే అనర్థాలను ప్రజలు, విద్యార్థులకు 'సంకల్పం' కార్యక్రమంలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, సీసీ కెమెరాల ఏర్పాటులో స్థానిక వ్యాపారులు, ప్రజల ఎంఎస్‌పిల సహకారం తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ వద్ద కాషనరీ బోర్డులను, స్టాపర్స్, లైటింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వివిధ స్టేషన్ రికార్డ్స్, జనరల్ డైరీ, పార్ట్ 1-5 రికార్డ్స్, హిస్టరీ షీట్స్, ప్రాసెస్ రిజిష్టర్, ఎఫ్ఐఆర్ ఇండెక్స్, కెడి చెక్ రిజిష్టర్, క్రైమ్‌చార్ట్, క్రైమ్ అబ్‌స్ట్రాక్ట్, బీట్ బుక్స్‌లను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ వార్షిక తనిఖీల్లో రాజాం రూరల్ సీఐ హెచ్.ఉపేంద్రరావు, సెబ్ సీఐ ఏ.వి.లీలారావు, సంతకవిటి ఎస్సై ఆర్.గోపాలరావు, ఆర్.ఎ.వలస ఎస్సై నీలావతి మరియు ఇతర పోలీస్ అధికారులు, ఎంఎస్‌పిలు, దత్తత పోలీసులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేసేందుకు కృషి

### వర్మీ కంపోస్ట్ యార్డులను పరిశీలించిన డీపీఓ భారతి సౌజన్య

ఆముదాలవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త



స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేసేందుకు పంచాయతీల్లో చెత్త సంపద కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డీపీఓ కె.భారతి సౌజన్య అన్నారు. మండలంలో దూసి, కలివరం గ్రామాల్లో గల చెత్త సంపద కేంద్రాలను గురు వారం పరిశీలించారు. గ్రామాల్లో అపరిశుభ్రత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించి తడి, పొడి చెత్తలను వేరు వేరుగా చేసి వర్మీ కంపోస్టును తయారు చేయాలన్నారు. వర్మీ కంపోస్టు ద్వారా పంచాయతీలకు ఆదాయం లభిస్తుందన్నారు. వర్మీ కంపోస్టు తయారీలో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందికి సూచించారు. అనంతరం దూసి, కొర్లకోట గ్రామ సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహించరాదని సూచించారు. ఇంటి పన్ను వసూలు కోసం స్వర్ణ పంచాయతీ వర్క్ విధానాన్ని పరిశీలించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీకి పంచాయతీల్లో శతశాతం ఇంటి పన్ను వసూలు జరగాలని ఆదేశించారు. ఇంటి పన్ను వసూలు జరగాలని ఆదేశించారు. ఇంటి పన్ను వసూలుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో ఈఓపిఆర్‌డి అన్నెపు గోపాలరావు, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, ప్రసన్న, శ్రీనివాస్, సాగర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు సరైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయ పార్వతి

వీరఘట్టం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ప్రభుత్వాసుపత్రుల్లో సరైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయపార్వతి అన్నారు. గురు వారం మండలంలోని బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. రోగుల ఆరోగ్య తనిఖీ వివరాలు, ఓపి రికార్డుల్లో పరిశీలించారు. సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కడైనా ఉంటుందా అని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యపర్యవేక్షకులు గ్రామాల్లో విరివిగా సందర్శించి సిబ్బంది పనితీరును పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పిహెచ్‌సిలలో వ్యాక్సిన్ నిల్వలు పరిశీలించి వినియోగించిన,మిగిలిన స్టాకు వివరాలు ఎప్పటికప్పుడు ఇ-విన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఫార్మాసిస్ట్‌కు సూచించారు. ఐఎల్ఆర్, బ్యాటరీ పనితీరును ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. అత్యవసర మందులు, కుక్కకాటు, పాముకాటు ఇంజక్షన్ల లభ్యత పరిశీలించారు. కాన్పులు రిజిష్టర్ పరిశీలించారు. జనన ధృవీకరణపత్రాలను సకాలంలో అందజేయాలన్నారు. వార్డు, ల్యాబ్, లేబర్ రూం పరిశీలించారు. వైద్యపరికరాల పనితీరు అడిగి తెలుసుకున్నారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ఆరా తీశారు. ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి నివేదికలు పురోగతి సాధించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. సాయంత్రం, రాత్రి వేళల్లో షిఫ్ట్ డ్యూటీ సిబ్బంది అందుబాటులో ఉంటూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యసేవలు అందజేయడంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ మానస, కార్యాలయ డెమో యోగీశ్వరరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త



# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలి

ఆముదాలవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త



సుస్థిరమైన అభివృద్ధితో మెరుగైన జీవన విధానంతో గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఎంపీడీఓ రోణంకి వెంకటరావు అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి పల్లెల్లో అభివృద్ధి బాటలు వేయడానికి సంకల్పించిందన్నారు. గ్రామాల్లో ఆరోగ్యకరమైన పరిస్థితులు కల్పన, గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛమైన నాణ్యమైన తాగునీరు కల్పన, పరిసరాలు పరిశుభ్రత వంటి పరిస్థితులను, అపరిశుభ్రత వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించేందుకు శిక్షణ కార్యక్రమాలు అందించినట్లు ట్రైనర్స్ తెలిపారు. నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ శిక్షణా కార్యక్రమానికి అన్ని విభాగాల సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు సుశిక్షితులైన శిక్షకులు, ఏఓ వాసుదేవరావు, ఈఓపిఆర్‌డి గోపాలరావు, సంతోష్, పాల్గొన్నారు.

# ఇరిగేషన్ పనులకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్ పనుల మరమ్మతుల కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ గురువారం తెలిపారు. ఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో గల సాగునీటి కాలువల్లో గుర్రపు డెక్క, మురుగు కాలువల్లో తూటికాడ తొలగింపు కోసం 20 పనులకు 17.93 లక్షల రూపాయల నిధులు, నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్‌లో అత్యవసర పనుల మరమ్మతుల కోసం 17 పనులకు 58.40 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలియజేశారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ఇరిగేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సాగునీటి కాలువల ద్వారా ఆయకట్టు ప్రాంతాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఇబ్బందులకు అధిగమించేందుకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే కూన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# దుప్పట్లు పంపిణీ చేసిన స్పెషల్ గైస్ ఫౌండేషన్ సంస్థ

కవిటి, డిసెంబర్ 19 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గల మూడు మండలాల్లోని కస్తూర్బా బాలికల పాఠశాలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వలన కొత్తగా పాఠశాలలో జాయిన్ అయిన ఆరవ తరగతి విద్యార్థులకు దుప్పట్లు కొరత ఉంటుంది. అందువలన గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి ఆట ఆవర తరగతి విద్యార్థులకు దుప్పట్లు మరియు అవసరమైన సామాగ్రిని సంస్థ సభ్యులు విద్యార్థులకు అందజేశారు. ఇందుకు సహకరించిన దాతలకు ఎస్జీఎఫ్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# రూ.33లక్షలతో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ రహదారికి సీసీ పనులు

కొత్తూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కర్లెమ్మ గ్రామ పంచాయతీ మహసింగి గ్రామ శివారున గల శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ రహదారి మార్గానికి ఎట్టకేలకు సీసీ పనులు స్థానిక నేతలు లోతుగెడ్డ ఇందిర రామ్, లోతుగెడ్డ భగవాన్ దాస్‌నాయుడు మరియు పడాల వెంకటకృష్ణల ఆధ్వర్యంలో సుమారు రూ.33లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్నట్లు తెలిపారు. జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కొత్తూరు తెదేపా నేత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు పరిశీలించారు. ఈ సందర్భంగా లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ రైతులందరి సహకారంతో యుద్ధ ప్రాతిపదికన సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయని ఆయన రైతులకు వివరించారు. కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీవరప్రసాదరావుతో పాటు పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.దుర్గాప్రసాద్, లోతుగెడ్డ ఇందిరారామ్, లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, పడాల వెంకటకృష్ణ, లోతుగెడ్డ కృష్ణ, ఎద్దు లక్ష్మణరావు, ఆదరి తిరుపతిరావు, పెద్దకోట వైకుంఠరావు, ఎద్దువెంకటరమణలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పీసా ఎన్నికలకు సర్వం సిద్ధం

సీతంపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త

సీతంపేట మండలంలో నిర్వహించనున్న పీసా ఎన్నికలు సర్వం సిద్ధం చేయడం జరిగిందని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. పోటీ చేయు అభ్యర్థులు తమ నామినేషన్‌ను ఉదయం 9.30 నుంచి 11.00 గంటల లోపు సంబంధిత ఎన్నికల అధికారికి సమర్పించారన్నారు. 11 గంటల తర్వాత ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు నిర్వహించుటకు మొత్తం ఓటర్లలో 1/3 కోరం తప్పనిసరిగా ఉండాలని కోరంలో 50 శాతం గిరిజనులై ఉండాలన్నారు. మర్రిగూడ, శంభం, ఆడలి, ఎగువతొత్తడి పెదరామ, దేవనాపురం, దారపాడు, మానాపురం, మండ బుడ్డడుగూడ, సామరెల్లి, జల్లార కుడ్డపల్లి, కడగండి రోలుగుడ్డి, గడిగుజ్జి, పుబ్బాడపెద్ద, పల్లంకివలస, మూర్తిగాడిగూడ, దిగువ దారబ పంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలన్నారు.

# గాంధీనగర్‌లో విద్యుత్ సమస్యకు మోక్షం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 17వ వార్డు గాంధీనగర్‌లో విద్యుత్ సమస్యకు మోక్షం లభించింది. విద్యుత్ స్తంభాలు లేక వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ వార్డు ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్‌యాదవ్ ఎలక్ట్రికల్ ఏఈ కిల్లి గోవిందరావు దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో 5 విద్యుత్ స్తంభాలను హుటాహుటిన ఏర్పాటు చేశారు. ఏఈకి, సిబ్బందికి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను అమిత్‌షా వెనక్కి తీసుకోవాలి

కొత్తూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త



బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను కొత్తూరు దళిత మహాసభ తీవ్రంగా ఖండించింది. గురువారం సాయంత్రం స్థానిక నాలుగురోడ్ల కూడలిలో కొత్తూరు దళిత మహాసభ నేతలు జలరిపిన నిరసన కార్యక్రమంలో వారంతా మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలు నిరసనలు మరింత తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అమిత్‌షా డౌన్ డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో దళిత మహాసభ నాయకులు టొంపల తిరుపతిరావు, వడమ శ్రీనివాసరావు, బిఎస్పీ నాయకులు బొడ్డేపల్లి కృష్ణారావు, మోజూరు రమేష్‌బాబు, గుడబండి సింహాచలం, టొంపల రామకృష్ణ, దూళి అప్పన్న, ఆర్.రాజారావు, పాగోటి బాబూరావు, సల్ల మన్మధరావు, బసవల వెంకటరావు, తలచంద్రి రాంబాబు, వడమ జవరాజు, కె.రవి తదితరులు పాల్గొన్నారు.

